www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 మంగళవారం

# వెలుతురు

రంగారెడ్డి। 16, ఏప్రిల్ 2024

తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 327, పేజీలు: 12, వెల: రూ.5/-




## ఎన్నికలు ముగిసే వరకు
# సరిహద్దుల్లో నిఘా

- అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట
- ఉన్నతాధికారుల సమావేశంలో సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్15(వెలుతురు): ఎన్నికలు.. పారదర్శకంగా, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పూర్తయ్యేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయించాయి. తెలుగు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సచివాలయంలో మిగతా.. 2లో



## ఆరు గ్యారెంటీలపై
# సమాధానం ఇవ్వండి

- రైతులకు కాంగ్రెస్ వెన్నుపోటు
- హామీలు తక్షణమే అమలు చేయాలి
- బోగస్ డిక్లరేషన్, గ్యారంటీలతో కాలం గడపొద్దు
- రాష్ట్రంలో మరో వసూలు రాజ్యం వచ్చింది
- కిషన్‌రెడ్డి రైతు దీక్షలు ప్రారంభం

హైదరాబాద్,ఏప్రిల్15(వెలుతురు): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయ డాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సోమవారం రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు రాష్ట్రంలో అనేక రకాలుగా రైతులకు అన్యాయం చేసింది. రైతు రుణమాఫీ చేస్తామని, ప్రతి నియోజక వర్గంలో లక్ష ఎకరాల సాగు చేస్తామని చెప్పి రైతు వ్యతిరేక విధానాలతో ఇబ్బందిపెట్టారు. అందుకే కేసీఆర్ ప్రభుత్వానికి గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్ డిక్లరేషన్లు, గ్యారంటీలు, మేనిఫెస్టో పేరుతో అనేక రకాలు గా 400 పైగా హామీలు ఇచ్చింది. ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పరిస్థితి లేదని విమర్శించారు.

రైతుల కష్టాలు తీరుస్తామని గ్యారంటీల పేరుతో మభ్యపెట్టారు. వంద రోజుల్లోనే మిగతా.. 2లో





## లోక్‌సభలో 15 ఎంపి
# సీట్లు గెలిపించండి

- ముదిరాజ్‌లకు మంత్రివర్గంలో చోటు కల్పిస్తాం
- ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేస్తాం
- ప్రధాని మోడీకి సుపారిగా మారిన కెసిఆర్
- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్, బిజెపిల కుట్రలు
- పాలమూరు బిడ్డ సీఎం అయితే తట్టుకోవడం లేదు
- నారాయణపేట జనజాతర సభలో సీఎం రేవంత్ నిప్పులు

నారాయణపేట,ఏప్రిల్15(వెలుతురు): లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 10శాతంగా ఉన్న ముదిరాజ్ లకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూప్‌లోకి మార్చేందుకు సుప్రీంకోర్టులో పోరాడతామన్నారు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల మేర రైతు రుణమాఫీ చేస్తాం' అని రేవంత్ అన్నారు. తాము ఇచ్చిన హామీని నెరవేర్చి రైతన్నలను ఆదుకుంటామని అన్నారు. ఈ విషయంలో బిఆర్ఎస్ నేతలు చేసే విమర్శలను తిప్పికొట్టారు. నారాయణపేటలో నిర్వహించిన 'కాంగ్రెస్ జనజాతర సభ'లో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్నా.. పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. మరోవైపు మాదిగల వర్గీకరణ చేయాల్సిందేనని, వాళ్లకు న్యాయం జరగాల్సిందేని సీఎం అన్నారు. భవిష్యత్తులో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదల్లేదు. కాంగ్రెస్ పార్టీ పేదలకు, బీసీలకు టికెట్లు ఇచ్చి గెలిపించింది. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్‌కు మించింది లేదు. నారాయణపేట మున్సిపాలిటీకి భూగర్భ డ్రైనేజీ మంజూరు చేస్తాం. రేవంత్ రెడ్డిని ఊడగొట్టాలని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అంటున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని ఆమె ఎప్పుడైనా మోదీని అడిగారా? మక్తల్- మిగతా.. 2లో

## ఆగస్టు 15 నాటికి
# రూ.2 లక్షల రుణమాఫీ

- ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం
- రుణమాఫీ విషయంలో వెనకడుగు వేసేదే లేదు
- త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ ఇల్లు
- కమిటీల ద్వారా లబ్ధిదారులకు అందిస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక హామీ

హైదరాబాద్,ఏప్రిల్15 (వెలుతురు): అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకడుగు వేసేదే లేదన్నారు. త్వరలోనే అర్హులైన వారిని ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించి.. లబ్ధిదారులకు అన్ని పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక హామీ ఇచ్చారు. ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లో చేర్చేందుకు పోరాడుతామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక హామీలను ఇచ్చారు. మిగతా.. 2లో

## ఈ ఏడాది వర్షాలే..
# వర్షాలు

- 106 శాతం వర్షపాతం నమోదవ్వవచ్చని ఐఎండీ అంచనా

న్యూఢిల్లీ,ఏప్రిల్15(వెలుతురు): భారత వాతావరణ శాఖ ప్రస్తుతం ఎండలతో విలవిల్లాడుతున్న ప్రజలకు చల్లని కబురు చెప్పింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు సీజన్‌లో అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది. లానినా పరిస్థితుల కారణంగా ఎక్కువ మిగతా.. 2లో

## గతం కన్నా మిన్నగా
# ధాన్యం కొనుగోళ్లు

- ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చర్యలు
- మద్దతు ధరలకు మాత్రమే అమ్ముకోవాలి
- బీఆర్ఎస్, బిజెపి ఆరోపణలపై ఉత్తమ్ మండిపాటు

హైదరాబాద్,ఏప్రిల్15(వెలుతురు): తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో రైతులు నష్టపోతున్నట్లు ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం



కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్థవంతంగా ముందుకువెళ్తోందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ఈ ఏడాది తప్ప.. గతంలో ఎప్పుడూ సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరగలేదన్నారు. రైతులు ధాన్యం మద్దతు ధరలకే అమ్ముకోవాలన్నారు. మేం ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం. ఇది మా గ్యారంటీ. గత ఏడాది 7,031 కొనుగోలు కేంద్రాలు ఉంటే.. ఇప్పుడు 7,149 ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పటికే 6,919 కేంద్రాలు ప్రారంభించాం. కొన్నిచోట్ల ట్రేడర్లు కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా ఆదేశాలిచ్చాం. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నాం. తెలంగాణ రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా కనీస మద్దతు ధరకు తక్కువకు అమ్ముకోవద్దు. వ్యవసాయ ఉత్పత్తులలో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసింది. ప్రతీ జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైందని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని, జూన్ 9వ తేదీన ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.తప్పకుండా అన్ని గ్యారంటీలకు కట్టుబడి ఉన్నామని.. మిగతా.. 2లో

## వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు
# కట్టుబడి ఉన్నాం..

- ఎలక్టోరల్ బాండ్స్‌పై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం
- నల్లధనం కట్టడికే ఈ పథకం తీసుకు వచ్చాం
- దేశ అభివృద్ధిపై నాకు ప్రత్యేక విజన్ ఉంది
- ఈడి, సిబిఐ కేసుల్లో ఎలాంటి వివక్షా లేదు
- ఓ వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో మోడీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ,ఏప్రిల్15(వెలుతురు): లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన 'ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్'పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ వారా సంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధాన మిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకువచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప మిగతా.. 2లో

## లిక్కర్ కేసులో కవితకు
# రిమాండ్ పొడిగింపు

- 23 వరకు జ్యుడిషయల్ రిమాండ్ విధింపు
- విచారణకు సహకరించడం లేదన్న సీబిఐ
- బయట బిజెపి చెప్పిందే..సిబిఐ అడిగిందన్న కవిత



న్యూఢిల్లీ,ఏప్రిల్15(వెలుతురు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాదులు, మిగతా.. 2లో

## న్యాయ వ్యవస్థలను అణగదొక్కాలని చూస్తున్నారు

- న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు
- సీజేఐకు మాజీ జడ్జీల లేఖ




న్యూఢిల్లీ,ఏప్రిల్15(వెలుతురు): న్యాయవ్యవస్థను కాపాడాలని కోరుతూ 21 మందితో కూడిన సుప్రీం, హైకోర్టు మాజీ న్యాయమూర్తులు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. న్యాయవ్యవస్థపై తీవ్ర ఒత్తిడి, తప్పుడు సమాచారాలతో అణగదొక్కేందుకు యత్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సంకుచిత రాజకీయ మరియు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు హానికరమని పేర్కొన్నారు. రాజకీయ ప్రముఖుల అవినీతి మిగతా.. 2లో

## బైజూస్ సీఈఓ రాజీనామా

బాధ్యతలు స్వీకరించిన రవీంద్రన్

న్యూఢిల్లీ,ఏప్రిల్15(వెలుతురు): ఆర్థిక సంక్షోభంలో ఉన్న బైజూస్ కు మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. బైజూస్ ఇండియా సీఈఓ అర్జున్ మోహన్ సోమవారం రాజీనామా చేశారు. దీంతో సీఈఓ బాధ్యతలను కంపెనీ వ్యవస్థాపకుడు బైజూ రవీంద్రన్ పర్యవేక్షించనున్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థకు సెప్టెంబర్‌లో అర్జున్ మోహన్ సీఈఓగా పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం సంస్థ కష్టకాలంలో ఉండగా.. సీఈఓ బాధ్యతల నుంచి అర్జున్ తప్పుకోవడం గమనార్హం. దీంతో నేటి నుంచి రవీంద్రన్ సంస్థ రోజూ వారి కార్యకలాపాలను పర్యవేక్షించనున్నట్లు కంపెనీ పేర్కొంది. రవీంద్రన్ క్యాట్ కోచింగ్ ఇస్తున్న తొలినాళ్లలో అర్జున్ ఆయనకు స్టూడెంట్ కావడం విశేషం. రవీంద్రన్‌కు అత్యంత నమ్మకస్తుడిగా పనిచేసిన అర్జున్ మోహన్‌కు మిగతా.. 2లో



## సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

- అరెస్ట్‌పై విచారణ 29కి వాయిదా
- సమాధానం ఇవ్వాలంటూ ఈడీకి నోటీసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్15(వెలుతురు): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులోనూ నిరాశే ఎదురైంది. కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానంలోనూ ఊరట లభించలేదు. ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. ఈ అరెస్ట్ ఛాలెంజ్ పిటిషన్‌ను ఏప్రిల్ 29న విచారిస్తానని జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఈడీకి నోటిసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. మిగతా.. 2లో

# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి..**
ఇచ్చిన గ్యారంటీలు అమలు చేస్తామని వెన్నుపోటు పొడిచారు. డిసెంబ రు 9న తక్షణమే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ నిలబెట్టుకోలేదు. నేడు రైతులకు తీసుకున్న అప్పులు చెల్లించలేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. రైతులు దళారీల దగ్గర మిత్తీలకు అప్పులు తెచ్చుకుని పంటలు పండిస్తే ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెడు తోందని అన్నారు. రాష్ట్రంలో వసూళ్లకు పాల్పడి ఆ పైసలను ఢిల్లీకి పంపడం పైనే శ్రద్ధ ఉందన్నారు.

### కేసీఆర్‌ను మించిన పాలన

గత ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పేరుతో దళితులను, గిరిజన బంధు పేరుతో గిరిజనులను మాయమాటలతో వెన్నుపోటు పొడిచారు. నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వసూలు రాజ్యం పోయి.. మరొక వసూలు రాజ్యం వచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ పాలన పోయి.. సోని యా గాంధీ కుటుంబ పాలన వచ్చిందన్నారు.

### బోగస్ డిక్లరేషన్..బోగస్ గ్యారంటీ

రూ. 2 లక్షల లోపు రైతు రుణాలను తక్షణమే మాఫీ, రూ. 15 వేలు రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ వంటి హామీలు ఇంతవరకు అమలు చేయలేదని ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ పాలనలో రూ.2200 మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తోందని, ప్రతి ఏడాది రూ.26 వేల కోట్ల ఖర్చుతో ధాన్యం కొంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన రైతు డిక్లరేషన్ బోగస్ డిక్లరేషన్.. రైతులకు ఇచ్చిన గ్యారంటీ బోగస్ గ్యారంటీ అని ధ్వజమెత్తారు.

### రైతులకు అండగా పోరాటం

నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక ఎకరానికి ఏడాదికి రూ.18 వేలు ఎరువుల సబ్సిడీ రైతులకు అందిస్తోంది. గత కేసీఆర్ ప్రభుత్వం క్రాప్ ఇన్సూరెన్స్ అమలు చేయకుండా రైతులను నిండా ముంచింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా బీఆర్ఎస్ సర్కారు అడ్డుకుందని విమర్శించారు. అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా అన్ని మండల కేంద్రాల్లో రైతులకు అండగా ఉండేలా బీజేపీ నిరసన దీక్షలు చేపట్టిందని వివరించారు. రైతులకు అండగా ఉంటామని, ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

# సుప్రీంలోనూ కేజ్రీకి దక్కని ఊరట

**మొదటిపేజీ తరువాయి..**
ఏప్రిల్ 24వ తేదీలోపు సమాధానం చెప్పాలని ఈడీని ఆదేశిం చింది సుప్రీంకోర్టు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయాలంది. ఈడీ అరెస్ట్, ట్రయిల్ కోర్టు కస్టడీని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతకుముందు.. కూడా తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ రౌస్ అవెన్యూ కోర్టులో, ఢిల్లీ హైకోర్టులో సైతం పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను రెండు కోర్టులు తిరస్కరించగా.. ఇప్పుడు సుప్రీం కోర్టు సైతం విచారణను తరువాత చేస్తానని చెప్పింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైల్లో ఉండక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఇదిలాఉంటే.. ఢిల్లీ లిక్కర్ కేసులో సీఎం కేజ్రివాల్‌కు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిం చింది రౌస్ అవెన్యూ కోర్టు. కేజ్రీవాల్ ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. దీంతో ఆయన్ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. ఢ్లీ ముఖ్యమంత్రి అర వింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమ వారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కి నోటీసులు జారీ చేసింది. అయితే కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం లభించలేదు. కేజ్రీవాల్ పిటిషన్‌పై తక్షణ విచారణకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నిరాకరిం చింది. ఈ పిటిషన్‌పై విచారణను ఏప్రిల్ 29కి వాయిదా వేస్తు న్నట్లు తెలిపింది. ఏప్రిల్ 24న నోటీసులపై సమాధానమిస్తామని ఇడి తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఎఎస్‌జి ఎస్.వి. రాజులు కోర్టుకు తెలిపారు. లిక్కర్ స్కామ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్ అరెస్టును ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. ఇడి అరెస్టు చట్టవ్యతిరేకం కాదని జస్టిస్ స్వర్ణకాంత పేర్కొన్నారు. దీంతో తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయనకు 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఆ కస్టడీ కూడా నేటితో ముగియనుండటంతో కేజ్రీవాల్‌ను నేడు కోర్టులో హాజరుపర్చనున్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు కట్టుబడి ఉన్నాం..

మొదటిపేజీ తరువాయి..
పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది.

నిర్ణయాలు తీసుకోవడంలో లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించి మెరుగుపరుచుకుంటాం. ఈ విషయంలోనూ మెరుగుపరచు కునేందుకు ఎంతో అవకాశం ఉంది. ఈరోజు దేశాన్ని నల్లధనం వైపు మనం నెట్టేశాం. ఇది పశ్చాత్తాపపడాల్సిన విషయం. నిజాయితీ వాళ్లు ఆలోచించినప్పుడు ప్రతి ఒక్కరూ పశ్చాత్తాప పడతారు' అని మోదీ ఈ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేశారు. ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును విపక్ష పార్టీలు, పౌర సమాజం కార్యకర్తలు స్వాగతించారు. ఈ పథకం కింద అత్యధికంగా నిధులు అందు కున్న పార్టీలో బీజేపీ మొదటి స్థానంలో ఉందని విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ స్కీమ్ ద్వారా బీజేపీ అవినీతికి పాల్పడి అత్యధిక విరాళాలు అందుకుందని విపక్ష 'ఇండియా' కూటమి ఆరోపించగా, కేంద్రం పారదర్శకంగానే స్కీమ్ ప్రవేశపెట్టిందని, తమ కంటే విపక్ష కూటమికి వచ్చిన విరాళాలే ఎక్కువని బీజేపీ స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికలవేళ అనేక కీలకాంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'తన ఇంటర్వ్యూలో సమాధా నాలు ఇచ్చారు. ఈడీ దాడులు, ఎలక్టోరల్ బాండ్లు, ఒకే దేశం ఒకే ఎన్నికలు, కాంగ్రెస్ మేనిఫెస్టో, సనాతన ధర్మంపై వ్యతిరేక వ్యాఖ్యలు సహా పలు ప్రశ్నలకు మోదీ సూటిగా సమాధానం చెప్పారు. .అభివృద్ధిపై నాకు చాలా పెద్ద ప్లాన్స్ ఉన్నాయి. నా నిర్ణయాలు ఎవరినో భయపట్టేందుకో, తగ్గించేందుకో కాదు. దేశ సర్వతోముఖాభివృద్ధికి సంబంధించినవి. మూడో టర్మ్‌లో దేశ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడం నా లక్ష్యం. అన్నారు. విజన్ 2047 అనేది కేవలం మోదీ విజన్ కాదు. దీని యాజమాన్య హక్కులు ఈ దేశానివే. ఇందుకోసం ఒక్క క్షణం కూడా నేను వృథా చేయదలచుకోలేదు. ఈడీ కేసులపై..బీజేపీ ప్రభుత్వం జైళ్లకు పంపుతోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో పసలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రిజిస్టర్ చేసిన కేసుల్లో రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులు, సంస్థలే గరిష్టంగా ఉన్నాయి. విపక్ష నేతలు ఎందరు జైలులో ఉన్నారు? ఎవరూ నాతో చెప్పలేదు కూడా. ఇదే విపక్ష నేత అక్కడ్నించే తమ ప్రభుత్వాన్ని నడపుతున్నారు. పాపభయం అనేది ఒకటుంది. నిజాయితీ పరులైతే భయం ఎందుకు? వాళ్లు మా హోం మంత్రిని నేను సీఎంగా ఉన్నప్పుడు జైలులో పెట్టారు. ఈడీ కేసుల్లో కేవలం 3 శాతం మందే రాజకీయ నాయకులు ఉన్నారు. తక్కిన 97 శాత కేసులకు రాజకీయాలకు సంబంధం లేదు. డ్రగ్స్ మాఫియా, అవినీతితో ప్రమేయం ఉన్న అధికా రులు, బినామీ ఆస్తులు పోగుచేస్తున్న అధికారులు ఇందులో ఉన్నారు. వారిని జైలుకు పంపాం. చట్టాలపై..ఏజెన్సీలను ప్రభావితం చేస్తున్నట్టు కొందరు చెబుతున్న వాటిలో ఒక్క చట్టం కూడా మా ప్రభుత్వం తీసుకురాలేదు. ఎన్నికల కమిషన్ సంస్కరణలు మాత్రం మా ప్రభుత్వం తెచ్చింది. ఒక ఫ్యామిలీకి సన్నిహితంగా ఉండే వారినే ఎన్నికల కమిషనర్లుగా చేసి, ఆ తర్వాత రాజ్యసభ సీట్లు, మంత్రి పదవులు ఇచ్చారు. మేము (బీజేపీ) ఆ స్థాయి పనులు చేయలేదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు దీనికి మేము కట్టుబడి ఉన్నాం. పార్లమెంటులో కూడా దీనిపై మాట్లాడాం. కమిటీ ఏర్పాటు చేశాం. కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. కమిటీకి చాలామంది ప్రజలు తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. కమిటీకి చాలా పాజిటివ్‌గా, సరికొత్త సూచనలతో స్పందనలు వచ్చాయి. నివేదికను అమలు చేస్తే దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై.. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికల్లో నల్లధనానికి ముకుతాడు వేసేందుకే ఈ పథకం తెచ్చాం. దర్యాప్తు సంస్థల చర్యలు తీసుకున్న తర్వాత 16 కంపెనీలు డొనేషన్లు ఇస్తే, దాంట్లో 37 శాతం మాత్రమే బీజేపీకి వచ్చాయి.

63 శాతం విపక్ష పార్టీలకు వచ్చాయి. ఎన్నికల బాండ్లు లేకపోతే అధికారం కోసం డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి, ఎక్కడకు వెళ్లాలనే ఆలోచనే వస్తుంది. ఎలక్టోరల్ బాండ్స్ సక్సెస్ స్టోరీ వెనుక ఇంత కథ ఉంది. నిర్ణయాలు తీసుకునేటప్పుడు లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. వాటిని సవరిం చుకుని, మెరుగుపరుచుకుని వెళ్లాలి. ఇందుకు అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి. రాహుల్ గాంధీపై..విమర్శలు చేస్తూ దురదృష్టకరం ఏమిటంటే ఏ మాటకూ కట్టుబడి ఉండటం కానీ, బాధ్యతగా వ్యవహరించడం కానీ కనిపించదు. ఒక నాయకుడి పాత వీడియోలు చూస్తే ఆయన ప్రతీ ఆలోచన పరస్పర విరుద్ధంగా కనిపిస్తుంది. దేశంలోని పేదరికాన్ని క్షణాల్లో నిర్మూలిస్తామని ఆయన చెబుతారు. 5–6 దశాబ్దాలు పాలించే అవకాశం వారికి వచ్చింది. జనం కూడా ఆ నాయకుడి మాట లపై లోతుగా ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ ..–దేశంలోని యువ ఓటర్ల ఆకాంక్షలను ప్రతిబించడంలో వారి మేనిఫెస్టో విఫలమైంది. ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేలా ఉంది. సూటిగా చెప్పాలంటే మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకునే యువకుల ఆకాంక్షలను బుగ్గిపాలు చేస్తుంది. 25 ఏళ్ల లోపు వారికి చాలా పెద్దనష్టమే జరుగు తుంది. వారి భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. సనాతన ధర్మంపై విషం జల్లుతున్న వారిపై (డీఎంకే) కాంగ్రెస్ ఎత్తుకు పొత్తు పెట్టుకుంటోందో వారినే అగడండి. కాంగ్రెస్ మైండ్‌సెట్ ఏమిటి? ఇది దేశ ప్రజలను సైతం కలవరపెడుతోంది. డీఎంకే బహుశా విద్వేషంతోనే పుట్టిన పార్టీ కావచ్చు. అయితే ఇక్కడ ప్రశ్న అదికాదు. కాంగ్రెస్ లాంటి పార్టీ తమ బేసిక్ క్యారెక్టర్‌ను కోల్పోయిందా అన్నదే ప్రధాన ప్రశ్న.–ఇండియా భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం. గ్రామాల్లో అత్యధిక రామాలయాలు కలిగిన రాష్ట్రం ఇండియాలో ఏదైనా ఉందంటే అది తమిళనాడు. అలాంటి తమిళనాడును సెపరేట్ యూనిట్‌గా ఎలా చెబుతారు? భిన్నత్వం అనేది ఉంది. నాగాలాండ్ వ్యక్తి పంజాబ్ వ్యక్తిలా ఉండడు. కశ్మీర్ వ్యక్తి గుజరాతీలా ఉండడు. ఆ వైవిధ్యం, భిన్నత్వమే మన బలం. ఆ వైవిధ్యంలోని బలాన్ని మనం ఆస్వాదించాలని అన్నారు. రామమందిర అంశం అనేది విపక్షాలకు రాజకీయ ఆయుధం. ఇప్పుడు అది వారి చేతిల్లోంచి జారిపోయింది. 400 పైగా లోక్‌సభ సీట్లను బీజేపీ గెలిస్తే రాజ్యాంగంలో మార్పులు తెస్తుందని, దేశంలోని వైవిధ్యానికి గండి కొడుతుందని ఆరోపణలు విపక్షాల సృష్టే. విపక్షాలతోనే అసలు సమస్య. వారే ఈ భయాందోళలను పుట్టిస్తున్నారు. మేము వైరుధ్యాన్ని ఆరాధిస్తాం. సెలబ్రేట్ చేసుకుంటాం.

ఎలాన్ మస్క్ ప్లాన్ ప్రకారం అమెరికన్ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ తెస్లా ఇండియాలో పెట్టుబడులు పెట్టాలను కుంటోంది. అయితే ఇండియాలోని యువకులకు ఉపాధి కల్పించాలనేది మన ప్రధాన షరతు. ఇండియాకు పెట్టబడులు రావాలనేది నా కోరిక. ఎవరు డబ్బులు పెడతారనేది ఇక్కడ విషయం కాదు. వారి ఉత్పత్తులు ఈ గడ్డపై తయారు కావాలి. దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు రావాలని కోరు కుంటున్నామని మోదీ వివరించారు.

# ఎన్నికలు ముగిసే వరకు సరిహద్దుల్లో నిఘా

**మొదటిపేజీ తరువాయి..**
ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం సోమ వారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ శాంతి కుమారి, ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. మే 13న పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఇప్పటికే సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం, శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. ఇదే వాతావరణాన్ని పోలింగ్ ముగిసే వరకు మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహదపడుతుంది. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రాకుండా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల్లో మరింత అప్రమత్తత అవసరం. పోలీసులు 36, ఆటవీ శాఖ 3, ఎక్సైజ్ 8, వాణిజ్యపన్నుల శాఖ 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాయి. 224 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో 24 గంటలూ పటిష్ఠ గస్తీని ఏర్పాటు చేశాం. తెలంగాణలో తీవ్రవాద ప్రాబల్యం లేదు. ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టుల కార్యకలాపాలు జరగకుండా ఇరు రాష్ట్రాల పోలీసులు, కేంద్ర బలగాలు సమన్వయంతో పనిచేస్తున్నారు'అని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. తెలంగాణతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని ఏపీ సీఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ రవి గుప్తా, అదనపు డీజీలు శివధర్ రెడ్డి, మహేష్ భగవత్, ఏపీ అదనపు డీజీ డా. శంకబ్రత బాగ్చి, ఏపీ వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. రజత్ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో 15 ఎంపి సీట్లు గెలిపించండి

మొదటిపేజీ తరువాయి..
వికారాబాద్ రైల్వే లైన్ కావాలని డిమాండ్ చేశారా? అని రేవంత్ ప్రశ్నించారు. గడిచిన పదేళ్లలో కేసీఆర్ ఎంతమందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులివ్వాలి. వారికి న్యాయం చేసేందుకే బీసీ కులగణనకు తీర్మానం చేశాం. భారాస ప్రభుత్వం పదేళ్లపాటు ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. కేసీఆర్ పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించారు. పాలమూరు బిడ్డ, పేదోడి బిడ్డ సీఎం అయితే దొరలు ఓర్వలేకపోతున్నారని విమర్శలు గుప్పించారు. దొరలు మాత్రమే కుర్చీల్లో కూర్చోవాలా? పేద బిడ్డలు కూర్చోవద్దా? కేసీఆర్.. తర్వాత ఆయన కుమారుడు మాత్రమే సీఎం కావాలా? జైలులో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు భారాస పార్టీని మోదీకి తాకట్టుపెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద ఉంచారు. భారాస ఓట్లన్నీ భాజపాకి మళ్లించాలని కేసీఆర్ చెబుతున్నారు. వందరోజులకే నన్ను గద్దె దించాలని కేసీఆర్ అంటున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు అనడం లేదన్నారు. కాంట్రాక్టర్లకో.. జాగీర్దార్లకో.. జమీందార్లకో కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వలేదు..సాధారణ రజక కుటుంబంనుంచి వచ్చివారిని, ముదిరాజ్ లకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. రజకుడు కాంగ్రెస్ లో ఎమ్మెల్యే అయిండు.. మక్తల్ లో ముదిరాజ్ బిడ్డకు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నామన్నారు. కేసీఆర్ ముదిరాజ్ బిడ్డలకు ఒక్క టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. అందుకే వంద అడుగులు గోతిలో బీఆర్ ఎస్ ను పాలి పెట్టారని అన్నారు.

కేసీఆర్ నిర్లక్ష్యానికి ముదిరాజులు నష్టపోయారన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పక్కనే కృష్ణానది పారుతున్న ఈ ప్రాంతానికి చుక్క నీరు లేదన్నారు. 4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఈ ప్రాంతానికి న్యాయం చేస్తామని అన్నారు. ఎంతోకాలంగా నారాయణపేట్, కొడంగల్, పరిగి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో వికారాబాద్–కృష్ణా రైల్వే లైన్ ను ఆనాడు కాంగ్రెస్ కేటాయించింది.. కాంగ్రెస్ , బీజేపీ కుట్రలు చేసి ఆపాయి..

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వికారాబాద్ కృష్ణా రైల్వే లైన్ తెస్తామన్నారు. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ను ఓడించేందుకు మోదీ నుంచి కేసీఆర్ సుపారీ తీసుకున్నారని ఆరోపించారు. భువనగిరి, చేవెళ్ల, మహబూబ్ నగర్, జహీరాబాద్, మల్కాజ్‌గిరిలో బీజేపీని గెలిపించేందుకు ట్రై చేస్తున్నారని చెప్పారు. ప్రధానిగా మోదీ వచ్చి సిలిండర్ ను రూ.12 వందలు చేశారని విమర్శించారు. ప్రతి పేదవాని ఇంటికి కరెంట్ ఉండాలనే ఉద్దేశంతోనే ఉచిత కరెంట్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి గ్రామాన ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇచ్చి ఆదుకుంది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కేసీఆర్ ఊరించి..ఊరించి ఊరవుతల ఇండ్లు కట్టి ఒక్కరికి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు కలిసి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని అంటున్నారని ఎందుకు ఓడించాలో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన మూడు నెలల్లో ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. పదేండ్లలో కేసీఆర్ విధ్వంసాలు సృష్టించారని అన్నారు. కేసీఆర్ తర్వాత కేటీఆర్ ముఖ్యమంత్రి కావడానికి ఇదేమైన రాచరికపు వ్యవస్థనా అని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డలు ముఖ్యమంత్రులు కావద్దా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. నారాయణపేటలో కాంగ్రెస్ జనజాతర భారీ బహిరంగ సభకు జనాలు భారీగా హాజరయ్యారు. ఈ సభలో ఎటుచూసినా జనాలే కనిపించారు. సభలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని మాటిచ్చారు. మాదిగల వర్గీకరణ జరగాల్సిందే.. వారికి న్యాయం జరగాల్సిందేనని భవిష్యత్‌లో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ ఏకమై సరితయాదవ్‌ను ఓడించారని.. ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదలలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్లు, శ్రీమంతులకు టికెట్లు ఇవ్వలేదని విషయాన్ని ఈ సభావేదికగా రేవంత్ వెల్లడించారు.

# ఈ ఏడాది వర్షాలే.. వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..**
మోతాదులో వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య నాలుగు నెలల కాలానికి గతంలో కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నాలుగు నెలల దీర్ఘకాల సగటు వర్షపాతం 87 సెంటీమీటర్లతో పోల్చితే.. వచ్చే నైరుతి రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం దేశంలో నమోదవ్వవచ్చని ఐఎండీ అంచనా వేసింది. ఈ విషయాన్ని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ సోమవారం వెల్లడించారు. 1951 నుంచి 2023 వరకు ఉన్న డేటా ప్రకారం లానినా, ఎల్‌నినా పరిస్థితుల కారణంగా దేశంలో 9 సార్లు అధిక వర్షపాతం నమోదైందన్నారు. గత నాలుగేళ్లలో రుతుపవనాలను సీజన్‌ను చూసుకుంటే.. సాధరణ, సాధరణం కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదైనట్లు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది కూడా లానినా పరిస్థితుల కారణంగా దేశంలో అధిక వర్షపాతం నమోదవుతుందన్నారు. వాయువ్య, ఈశాన్య, తూర్పు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో మినహా.. దేశంలోని అన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు కురుస్తాయన్నారు. గత ఏడాదిలా కాకుండా ఈ సంవత్సరం.. జూన్ నెల నాటికి దేశవ్యాప్తంగా రుతుపవనాలు విస్తరిస్తాయన్నారు. నైరుతి రుతుపవనాలు సీజన్‌లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు.

# గతం కన్నా మిన్నగా ధాన్యం కొనుగోళ్లు

**మొదటిపేజీ తరువాయి..**
అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 100 హామీలు ఇచ్చి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తాము ఐదు హామీలను ఇచ్చి 70 రోజుల్లో అమలు చేశామని తెలిపారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో పూర్తిగా సమర్థవంతంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. రైతులకు ధాన్యం విషయంలో ప్రభుత్వం అన్యాయం చేస్తుందటూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న ఆరోపణలేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు ఎప్పుడు సమర్థవంతంగా జరగలేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యాన్ని సమర్థవంతంగా కొంటున్నామని.. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవద్దని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను 2022–23 ఏప్రిల్ 9వ తేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి 23వ తేదీనే ఈ కేంద్రాలను ప్రారంభించినట్లు వివరించారు. గత ఏడాది 7031 ఉంటే ఇప్పుడు 7149 పెంచామని తెలిపారు. ఇప్పటికే 6919 కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ సమయానికి గత ఏడాది 335 ధాన్యం కేంద్రాలు మాత్రమే ప్రారంభించారని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రతి రైతుకి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వానికి ధాన్యం వేలంలో అదనపు ఆదాయం వస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. గత ప్రభుత్వం ఎక్కువ నిల్వ ఉన్న యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. పౌర సరఫరాల శాఖను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా నడిపించిందని మండిపడ్డారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రిసైక్లింగ్ మాఫియాగా తయారైందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇండియా కూటమికి 272 స్థానాలకు పైగా గెలుచు కుంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని తెలిపారు. రాహుల్ గాంధీ జూన్ 9వ తేదీన ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. తన అనుభవంతో చెబుతున్న ఇండియా కూటమి తప్పకుండా గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో 70 రోజుల్లో 5 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.

# న్యాయ వ్యవస్థలను అణగదొక్కాలని చూస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి..**
ఆరోపణలకు సంబంధించిన కేసుల్లో నిందితులుగా ఉన్న వారు న్యాయవ్యవస్థకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. ఈ తరుణంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు అపనమ్మకం కలుగుతుందని ఆరోపించారు. ఈ ప్రక్రియలు న్యాయవ్యవస్థ పనితీరును కించపరి చేలా ఉన్నాయని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే కోర్టులను వాడుకుంటున్నారని, ఇబ్బంది పెట్టేందుకు కొందరు యత్నిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఉద్దేశ్యపూర్వకంగానే ప్రకటనలు కూడా చేస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. కోర్టులను ఇన్‌ఫ్లుయెన్స్ చేయడం ఈజీ అంటూ పలువురు చేస్తున్న వ్యాఖ్యల పట్ల ప్రజలకు న్యాయవ్యవస్థపై నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు 600 మంది లాయర్లు కలిపి లేఖను రాశారు. అనవసన ఒత్తిళ్ల నుంచి న్యాయవ్యవస్థను రక్షించుకోవాలని కోరారు. కోర్టుల తీర్పులను ప్రభావితం చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంలోని న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు.

# బైజూస్ సీఈఓ రాజీనామా

**మొదటిపేజీ తరువాయి..**
సంస్థలో మంచి పేరుంది. సీఈఓ అయిన తర్వాత అర్జున్ కంపెనీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించడంతో పాటు, మరికొందరికి వర్క్ ఫ్రమ్ హోం సదుపాయం కల్పించారు. దేశవ్యాప్తంగా ఆఫీసులన్నింటినీ మూసివేశారు. అనుబంధ సంస్థ ఆకాశ్ కార్యకలాపాలను సైతం ఆయనే పర్యవేక్షించారు. తొలుత కంపెనీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా పనిచేసిన ఆయన మధ్యలో రెండేళ్లపాటు అప్‌గ్రాడ్ ఇండియా సీఈఓగా పనిచేయగా గత సెప్టెంబరులో బైజూస్ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. అర్జున్ రాజీనామాతో కంపెనీ తన వ్యాపారాలను మూడు కేంద్రీకృత విభాగాలుగా విభజించింది. లెర్నింగ్ యాప్, ఆన్‌లైన్ తరగతులు, ట్యూషన్ కేంద్రాలు, టెస్ట్–ప్రిప్‌లుగా వర్గీకరించింది. కంపెనీ రోజువారీ కార్యకలా పాలకు బాహ్య సలహాలు ఇవ్వడం కోసం అర్జున్ సహకారాన్ని కంపెనీ కోరింది. ఇన్ని రోజులు కంపెనీ కష్టకాలంలో పనిచేసినందుకు అర్జున్ మోహన్ కు బైజూస్ ధన్యవాదాలు తెలిపింది.

# లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు

**మొదటిపేజీ తరువాయి..**
కవిత తరపున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించామని.. విచారణకు ఆమె సహకరించలేదని సీబీఐ ఆరోపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కవితను 9 రోజుల జ్యూడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీని ప్రకారం.. కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యూడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. కోర్టులోకి వెళ్లే ముందు కవిత జై తెలంగాణ నినాదం చేశారు. వాదనల అనంతరం కోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీ అని ఆరోపించారు. బయట బీజేపీ వాళ్లు అడగిందే.. లోపల సీబీఐ అడుగుతోందన్నారు. రెండు నెలల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని, కొత్తగా ఏమీ లేదన్నారు కవిత. కాగా, కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు తీహార్ జైల్లో ఉండనున్నారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించామని.. లేని భూమి ఉన్నట్టుగా చూపి అమ్మకానికి పాల్పడిన విషయంపై ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్దేశపూర్వ కంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పిందని చెప్పుకొచ్చారు. మాగుంట శ్రీని వాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశా లపైనా ప్రశ్నించినట్లు తెలిపారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఆమె విచారణను, సాక్షులను ప్రభా వితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి అని అన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉందన్నారు. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించాలని కోరుతున్నామని రిమాండ్ అప్లికేషన్‌లో సీబీఐ పేర్కొంది.

# ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి..
రాష్ట్రంలో కాంగ్రెస్ కు 15 ఎంపీ స్థానాలు గెలిపిస్తే ముదిరాజ్ వ్యక్తికి మంత్రిగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందారులకు మాత్రమే టికెట్ ఇవ్వదని.. అన్ని వర్గాల వారికి టికెట్ ఇచ్చి గెలిపించిందని గుర్తు చేశారు. రాష్ట్ర జనాభాలో ముదిరాజ్ లు 10 శాతం మంది ఉంటే.. కేసీఆర్ కేవలం ఒక్కరికి మాత్రమే సీటు ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం కేసీఆర్ పట్టించుకోలేదు కనుకనే.. వంద అడుగుల గోతిలో బీఆర్ఎస్ ను పాతిపెట్టారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణ పేట జిల్లాలో కాంగ్రెస్ నిర్విహించన జనజాతర సభలో ముఖ్యమంత్రి ప్రజలకు ఈ హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం మహబూబ్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తోందని సీఎం తెలిపారు. పక్కనుంచే కృష్ణా నది పారుతున్నా సరే బీఆర్ఎస్ పట్టించుకోకపోవడంతో.. చుక్క నీరు లేకుండా పోయిందన్నారు. అందుకే రూ.4వేల కోట్లతో మక్తల్, నారాయణపేట్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి%ా% లక్షా 30 వేల ఎరకాలకు నీళ్లిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. నారాయణపేట్, కొడంగల్, పగిరి, వికారాబాద్ ప్రజలు రైల్వే లైన్ కోసం ఎదురు చూస్తున్నారని దాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని సీఎం మాటిచ్చారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వికారాబాద్–కృష్ణా రైల్వే లైన్ ను కేటాయించిందని.. కానీ బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేసి దాన్ని ఆపించిందని అన్నారు. అయితే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వికారాబాద్–కృష్ణా రైల్వే జోన్ తీసుకువస్తామన్నారు.



# ఈ-కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించిన హయత్ నగర్ నారాయణ స్కూల్

**హయత్ నగర్ వెలుతురు ఏప్రిల్ 15:**
హయత్నగర్ నారాయణ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల ఏజీఎం రవీంద్రబాబు , ఈ -కిడ్స్ కో-ఆర్డినేటర్ స్వప్న , ప్రిన్సిపల్ లావణ్య , ఈ -కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ లావణ్య మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ స్వప్నమేడం గారు మాట్లాడుతూ. తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విధ్యార్థులు ఎన్నో ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు.

# కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడడంపై కోర్టు ఆగ్రహం

### మరోసారి ఇలా చేయొద్దంటూ రౌస్ ఎవెన్యూ కోర్టు వార్నింగ్

**న్యూఢిల్లీ ఏప్రిల్ 15 (వెలుతురు న్యూస్):**
లిక్కర్ పాలసీ స్కాం కేసులో జైలుపాలైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు కోర్టు సోమవారం వార్నింగ్ ఇచ్చింది. కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. జర్నలిస్టులు ప్రశ్నలు అడిగితే బదులు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. మరోసారి ఇలా చేయొద్దంటూ రౌస్ ఎవెన్యూ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా హెచ్చరించారు. అనంతరం జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 23 వరకు విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కోర్టు నుంచి కవితను అధికారులు తీహార్ జైలుకు తరలించారు.ఈ సందర్భంగా కవిత మళ్లీ మీడియాతో మాట్లాడారు.




న్యాయమూర్తి హెచ్చరికలను పెడచెవిన పెట్టి మీడియాతో మాట్లాడారు. ఇది సిబిఐ కస్టడీ కాదని, బిజెపి కస్టడీ అని వ్యాఖ్యానించారు. 'ఇది సిబిఐ కస్టడీ కాదు.. బిజెపి కస్టడీ. రెండు నెలల నుంచి అడిగిందే అడుగుతున్నారు. బయట బిజెపి అడిగిందే.. లోపల సిబిఐ అడుగుతోంది. ఇందులో కొత్తది ఏమీ లేదు' అని కవిత ఆరోపించారు. మధ్యంతర బెయిల్ కోసం కవిత పెట్టుకున్న పిటిషన్ ను కోర్టు ఇప్పటికే తోసిపుచ్చింది. రెగ్యులర్ బెయిల్ పై దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు ఈ నెల 16న విచారించనుంది.

# సంవత్సరాంతానికి బంగారం ధర రూ. 82 వేల మార్కును దాటే అవకాశం

**హైదరాబాద్ ఏప్రిల్ 15 (వెలుతురు న్యూస్):**
నగరంలోనూ, దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ బంగారం ధర పెరుగుతోంది. మధ్య ప్రాచ్యంలో



జియోపొలిటికల్ టెన్షన్ కారణంగా గత కొన్ని వారాలుగా బంగారం ధర పెరుగుతూ పోతోంది. ప్రస్తుతం నగరంలో బంగారం ధర 10 గ్రాముల 22 క్యారట్లు రూ. 67050గాను, 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 73150 గాను ట్రేడవుతోంది.గోల్డ్ మన్ సాక్స్ అంచనా నిజమైతే, సంవత్సరాంతానికి హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ ల బంగారం ధర రూ. 75 వేలు, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 82 వేల మార్కును దాటే అవకాశం ఉంది.

# బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కంపెనీలో పని చేసే కార్మికులుగానే గుర్తించారు

### మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుపై కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఏప్రిల్ 15(వెలుతురు న్యూస్):**
స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ చేరిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కంపెనీలో పని చేసే కార్మికులుగానే గుర్తించారని, పార్ట్‌నర్స్ అనే ఫీలింగ్ ఎప్పుడు కలగలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎప్పుడు ఓనర్ షిప్ రాకపోవడంతో మనసు పెట్టి పెట్టి పని చేయడం కష్టమైందన్నారు. తమ అభిప్రాయాలను కెసిఆర్ ఎప్పుడు లైట్ తీసుకునేవారని, ఆయనకు ఎం తెలుసునని అడిగారు.




కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీని వీడిన సందర్భంగా ఆయనపై ఆ పార్టీ నేతలు ఘాటు వ్యాఖ్యలు చేసిన విషయం విధితమే. రాజకీయాల్లో కెసిఆర్‌కు కడియం శ్రీహరి చేసిన నమ్మకం ద్రోహం ఎవరు చేయలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# పోలీసులు సోదాలలో 1400 కిలోల బంగారం స్వాధీనం

**చెన్నై ఏప్రిల్ 15 (వెలుతురు న్యూస్):** 1400 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో జరిగింది. పోలీసులుత తెలిపిన వివరాల ప్రకారం... శ్రీపెరుంబదుదూర్-కుంద్రత్తూర్ రహదారిలో వెళ్తున్న ప్రైవేటు సెక్యూరిటీ వాహనంలో పోలీసులు సోదాలు జరిపారు. తనిఖీలు నిర్వహించగా లారీలో 1000 కిలోల బంగారం, మరో మినీ కంటెయినర్‌లో 400 కిలోల బంగారాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బంగారాన్ని చెన్నై విమానాశ్రయం నుంచి శ్రీపెరుంబుదూర్ ప్రాంతం మన్నూరులోని ఓ గోదాముకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. 400 కిలోల బంగారానికి ఆధారాలు ఉన్నాయని, మిగిలిన దానికి లేవని పోలీసులు తెలిపారు.




# న్యాయం కోసం తన జీవితాంతం పోరాడిన ఉద్ధారకుడు



**- శివ ప్రకాష్**

1891 ఏప్రిల్ 14న, మధ్యప్రదేశ్‌లోని మహు చావనీలో, తండ్రి సువేదార్ రామ్‌జీ సక్పాల్ మరియు తల్లి భీమాబాయి కుటుంబంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మించారు. తీక్షణమైన బుద్ధిగల, విశ్రమించని కృషి, విద్యాభిమానం, దోపిడీ, అణగారిన మరియు అణచివేతకు గురైన వారి కోసం చేసిన పోరాటం కారణంగా అతను దైవదూతగా గుర్తింపు పొందాడు. ఆర్థిక నిపుణుడు, కార్మిక నాయకుడిగా ఉండటంతో పాటు బాబా సాహెబ్ జీవితం దేశభక్తితో నిండి ఉండేది. బాబా సాహెబ్ సామాజిక సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం తన జీవితాంతం పోరాడిన ఉద్ధారకుడు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన ముఖ్యపాత్ర కారణంగా భారతీయులందరూ ఆయనను రాజ్యాంగ నిర్మాతగా గుర్తుచేసుకుంటారు.

మన దేశంలో లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో డా.భీంరావు అంబేద్కర్ జయంతి వచ్చింది. దాదాపు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓట్లతో వచ్చే ఐదేళ్లకు 18వ పార్లమెంటును ఏర్పాటు చేయబోతున్నారు.18 ఏళ్లు నిండిన తర్వాత దాదాపు 2 కోట్ల మంది యువ ఓటర్లు కూడా తమ ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు తొలిసారిగా తమ ఓటును వినియోగించుకోనున్నారు. యువ ఓటర్లను ఉద్దేశించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ,18వ పార్లమెంట్‌ను ఎన్నుకునే పనిని 18 ఏళ్లు నిండిన యువకులు చేస్తారని అన్నారు. ప్రస్తుతం రాజకీయ పార్టీలన్నీ ఎన్డీయే, ఇండియా అని రెండు గ్రూపులుగా చీలిపోయాయి. ఎన్డీఏ కూటమి శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతిలో సమర్థంగా ఉంది. గత 10 సంవత్సరాలలో సాధించిన విజయాల ఆధారంగా బిజెపికి మరియు కూటమికి ఓటు వేయాలని దేశవ్యాప్తంగా ఓటర్లకు పిలుపునిచ్చారు. అదే సమయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోని నాయకత్వంతో, బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, ఇండియా కూటమి తమకే ఓట్లు వేయాలని కోరుతోంది. వివేకము విచక్షణా ఆధారంగా ఓటర్లు తమ ప్రతినిధులను మరియు ప్రభుత్వాన్ని ఎంచుకోవడానికి వంద శాతం ప్రయత్నించేయాలి.

ప్రతి ఓటరుకు జాతీయ బాధ్యత ఉంది. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో తిండి, దుస్తులు, ప్రేమ, పెళ్లి వంటి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోదని పేర్కొంది. ఈ వాగ్దానం ద్వారా ఇటీవల కర్ణాటకలోని పాఠశాలల్లో జరిగిన హిజాబ్ ఘటనను, లవ్ జిహాద్ మనస్తత్వాన్ని కాంగ్రెస్ సమర్థిస్తే, అది దేశానికి ఆత్మహత్యే అవుతుంది. పాఠశాల విద్యార్థుల మధ్య పరస్పర ప్రేమ,సౌభ్రాతృత్వం, సమానత్వం మరియు క్రమశిక్షణ తీసుకురావడానికి ఏకరీతి వస్త్రధారణ నిర్ణయించబడింది. ఇలాంటి డిమాండ్‌ను సమర్థించడం వల్ల విద్యార్థుల్లో శత్రుత్వపు విషాన్ని కరిగించేలా పని చేస్తుంది. కేవలం



హిజాబ్‌తో ఆగిపోవడం కంటే ఈ ధోరణి ఎంత దూరం వెళుతుందో చెప్పడం కష్టం. సుప్రీంకోర్టు కూడా చాలాసార్లు తన నిర్ణయాలను ఇచ్చింది. మైనారిటీ ఓట్ల కారణంగా కాంగ్రెస్ రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు నిర్ణయాలను వ్యతిరేకిస్తోంది. గత ఐదేళ్లుగా దేశంలో భయానక వాతావరణం నెలకొందని కాంగ్రెస్ తన న్యాయ లేఖలో పేర్కొంది. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు చట్టాలను, ఏజెన్సీలను ఆయుధాలుగా చేస్తున్నారని చెబుతుంది. ఇలా చెప్పడం ద్వారా సీబీఐ, ఈడీ వంటి శాఖలు అవినీతిపై తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ వేలు పెట్టినట్లవుతుంది. నిజానికి దేశంలో నక్సలిజం, సరిహద్దు ఉగ్రవాదం తగ్గుముఖం పట్టాయి. గూండాలు, కిరాతకులు, టెర్రరిస్టులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారు భయపడుతున్నారు.

ఇంతకుముందు బహిరంగ ప్రదేశాల్లో "తెలియని వస్తువులను ముట్టుకోవద్దు, అది బాంబు కావచ్చు" అని రాసేవారు, ఇప్పుడు అలా వ్రాయడం లేదు. సామాన్య పౌరులు నిర్భయంగా జీవిస్తున్నారు. దేశ సంపదను తమ సంపదగా భావించిన అవినీతిపరుల్లో భయానక వాతావరణం నెలకొంది.వారిలో భయం మంచి పరిపాలనకు సంకేతం.

కుటుంబ ఆధారిత పార్టీల నాయకులు తమ ఉనికి అంతం అవుతుందని భయపడుతున్నారు. రాజ్యాంగ సభలో చర్చ సందర్భంగా, అసెంబ్లీ సభ్యులు శ్రీ మహావీర్ త్యాగి, కుటుంబ వాద సమస్యను ఎత్తిచూపుతూ, భవిష్యత్తులో, "కెరీర్ రాజకీయ నాయకులు" యొక్క ప్రత్యేక తరగతి పుట్టుకొస్తుందని, వారు తమ జీవితమంతా రాజకీయాల్లోనే గడపాలనుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి మనుగడ కోసం రాజకీయాలపై ఆధారపడుతారన్నారు. దేశంలో కుటుంబ ఆధారిత పార్టీ ఆవిర్భవించింది. ఆ సమయంలో వారి ఆందోళన స్పష్టంగా ఉంది. ఏజెన్సీలు దోషులు కానీ వారిపై చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు కానీ కోర్టు నిర్ణయాలు కూడా ఏజెన్సీలకు మద్దతునిచ్చాయి. షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ భవన నిర్మాణానికి సంబంధించి ముద్రించిన రసీదుల సేకరణ సమయంలో కార్మికులను ఉద్దేశించి బాబా సాహెబ్ అంబేద్కర్ మాట్లాడుతూ, రసీదు పుస్తకాలను తిరిగి ఇవ్వకపోవడం, మొత్తం సేకరణను డిపాజిట్ చేయకపోవడం సంస్థకు, ప్రజలకు చేసిన మోసం అని,అటువంటి మోసం చట్టం ప్రకారం శిక్షార్హమైనదని చెప్పిన బాబా సాహెబ్ యొక్క మాటలు అవినీతి పట్ల అతని వైఖరిని వెల్లడిస్తున్నాయి. అవినీతికి మద్దతిస్తూ కాంగ్రెస్ దేశంతో పెద్ద నాటకం ఆడుతోంది. సామాజిక న్యాయ సందేశాన్ని అందించిన మహానుభావులకు పాఠ్యపుస్తకాలలో స్థానం కల్పిస్తామని, బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరిట ప్రభుత్వ భవనాన్ని, గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని కాంగ్రెస్ తన న్యాయ పత్రంలో హామీ ఇచ్చింది అయితే కాంగ్రెస్ ప్రవర్తన ఎప్పుడూ బాబా సాహెబ్ పట్ల నిర్లక్ష్యంగా ఉంది. ముంబై, భండారా ఎన్నికల విజయానికి కాంగ్రెస్ అడ్డంకిగా మారింది. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో బాబా సాహెబ్ చిత్రపటం పెట్టాలన్న డిమాండ్‌ను నెహ్రూ తిరస్కరించారు. ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రవర్తన మరియు అతని సంఘ వ్యతిరేక విధానాల వల్ల అవమానానికి గురై 1951లో మంత్రివర్గం నుండి బాబా సాహెబ్ అంబేద్కర్ వైదొలిగారు.





# పటాన్‌చెరులో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

### పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ

**రామచంద్రాపురం వెలుతురు ఏప్రిల్ 15:**
రామచంద్రాపురం లోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఎంపీ అభ్యర్థి నీలం మధు, పటాన్ చెరు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



# రెక్క ఆడితేగాని డొక్కా ఆడని చేనేత కుటుంబాల పరిస్థితి

### కుర్ని (నేసే ) కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ డిమాండ్

**హైదరాబాద్ ఏప్రిల్ 15 (వెలుతురు న్యూస్):** బీకుర్ని (నేసే) నాలుగు లక్షల 50 వేల జనాభా ఉన్నటువంటి కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ డిమాండ్ చేసారు. ఖైరతాబాద్‌లోని తెలంగాణ కుర్ని (నేసే) వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో కుర్ని రాష్ట్ర కుల అధ్యక్షులు పీజికే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కుర్ని (నేసే) ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తట్టే మహేష్ మాట్లాడుతూకార్పొరేషన్ చైర్మన్ పదవి ఇస్తే చేనేత కుటుంబాలు బాగుపడతాయి అని అన్నారు.అందరి గౌరవాన్ని కాపాడే చేనేత వస్త్రం ఎంత విలువైనదో మనం రోజు ధరించే దుస్తులు కనపడుతుంది అలాంటి బట్టలు తయారు చేసే నేతన్నకు ఎందుకు గౌరవం ఇవ్వడం లేదు ఇప్పుడైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి చేనేత కుటుంబాలకు 45 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలా అలాగే చేనేత భీమా కూడా5,00,000 ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.పాల్గొన్న వారిలో డాన్ వీరన్న, డాక్టర్ పి జి కే వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ ఆంజనేయులు రియల్ ఎస్టేట్ గడిగే సిద్ధి రామప్ప, కేకే యాల్ల ప్ప మై లే రమేష్ వైన్ డింగ్నా నా గరాజ్ కనికే చిట్టి ఆంజనేయులు, కౌన్సిలర్ సరళ పావని వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు కాకి ఎల్లప్ప మైలే రమేష్ మైలే నాగరాజ్ మాచర్ల సర్పంచ్ పీజీ సిద్ధి రామప్ప, మాదుగుండ కామేష్, కనికే రానా, కాకే జగన్నాథం, గడిగ వెంకటేష్, రవి,గట్టు, గొర్లఖాన్దొడ్డి, ఎక్లాస్పూర్ మరియు రాజోలి రాష్ట్రస్థాయి నుండి వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి చేనేత కార్మికులు పాల్గొన్నారు.




# ఆనందాశ్రమమును సుందర వందనముగా తీర్చిదిద్దుతా...

### బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్

**వికారాబాద్ ఏప్రిల్ 15 (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ జిల్లా, ఎన్నేపల్లి గ్రామంలో ఆనంద ఆశ్రమంలో 21వ గురువు అయిన విజయమాంబ గురు భక్తి మార్గంలో ఉన్న భక్తులు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ను పాపరాజు, గంగరాజు గారి 37వ ఆరాధన దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో హాజరైన కోవూరి జ్యోతి, న్యాయవాధి కోవూరి సత్యనారాయణ గౌడ్ దంపతులను మర్యాదపూర్వకంగా శాలువాలతో విజయమాంబ గురు భక్తి మార్గంలో ఉన్న భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిన్యాయవాది కోవూరిసత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ విజయమాంబ గురుభక్తి మార్గంలో ఉన్న భక్తుల అందరి ఆశీర్వాదంతో తనను విజయపతంలో ముందుకు నడిపిస్తున్నందుకు వికారాబాద్ జిల్లా పాపారాజు, గంగరాజు ఆనందాశ్రమము భక్త మహాశయులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అందరి ఆశీర్వాదం, బుద్ధి, బలం తోడైతే ఆనందాశ్రమమును సుందర వందనముగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు. ఈ సందర్భంలో అక్కడికి విచ్చేసిన భక్త మహాశయులందరూ సత్యనారాయణ గౌడ్‌ను అభినందించి, ఆశీర్వదించి కృతజ్ఞతా భావం తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆనందాశ్రమం కార్యక్రమాలను నిర్వహించిన అంజన్న, కరాటే మాస్టర్ అశోక్ గారు, శ్రీశైలం గౌడ్ స్వామి, మరియు ఆనందాశ్రమం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# సంపాదకీయం..

## ఉచిత హామీలకు అంతం లేదా!

రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించాలి. అధికారం కోసం గడ్డి కరవడం సరికాదు. డబ్బులను తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేతికి ఎముకే లేదన్నట్లుగా ఖర్చు పెట్టేస్తున్నారు. ఇలా చేయడం వల్ల రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. దీనిని ప్రజలు గుర్తించి అప్రమత్తం కావాలి. అలాంటి పార్టీలను, నాయకులను దూరం పెట్టకుంటే రాష్ట్రం అధోగతి పాలు కావడంతో పాటు, అభివృద్ధికి నిదులు లేకుండా పోతున్నాయి. జీతాలు సక్రమంగా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఈ ఎన్నికల్లో గతంకన్నామిన్న తీరులో ఇబ్బడిముబ్బడిగా డబ్బులు పందేరం చేసే పథకాలు ప్రకటిస్తున్నారు. పోటీపడి పెన్షన్లు, నగదు బదిలీ హామీలు గుప్పిస్తున్నారు. వీటన్నటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారన్న ఆలోచన చేయడం లేదు. కేవలం అధికారంలోకి రావడమే లక్ష్యంగా హామీల వరదలు పారిస్తున్నారు. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓట్లు వేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంఓేమం పేరుతో చేసిన పందేరాల వల్ల రాష్ట్రాలు అప్పుల కుప్పగా మారింది. దీనిని నిలదీసేదెవరన్నది చూడాలి. కేంద్రం కూడా చేష్టలుడిగి అప్పులు చేసుకునే వెసులబాటు కల్పిస్తోంది. ఈ వినాశక విధానాల వల్ల అభివృద్ధి వెనక్కి పోతోంది. ఎన్ని పథకాలు ప్రవేశ పెట్టినా ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటికి మొన్న తెలంగాణలో తనకు తిరుగులేదన్న కెసిఆర్ ప్రజాగ్రహానికి గురయ్యారు. పథకాల పేరుతో డబ్బులను పంచుతూ ఇదే సంక్షేమ రాజ్యం అని చెప్పుకుంటున్న తెలుగు రాష్ట్రాల సిఎంలు పథకాలను సమీక్షించుకోవాల్సిన అసవరం ఏర్పడింది. పథకాల పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేయడం తగదు. ప్రధానంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో ముందు సబ్సిడీ బియ్యం పథకాన్ని సమీక్షించాలి. కిలోరూపాయి బియ్యం పథకంతో పాటు తెల్ల రేషన్ కార్డుల సంఖ్యను సమీక్షించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను బాగుచేసివుంటే ఆరోగ్యశ్రీల అవసరం రాదు. ఎప్పుడో 40 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ కిలో రెండు రూపాయల బియ్యం పథకం ప్రవేశ పెడితే ఉమ్మడి ఎపిలో నాటి సిఎం కిరణ్ కుమార్ రెడ్డి కిలో రూపాయికే బియ్యం పథకం ప్రవేశ పెట్టారు. దీనిని కేవలం రాజకీయ లబ్దికోసం మాత్రమే ప్రవేశ పెట్టిన సంగతి తెలుసు. దీంతో కోట్లాది రూపాయాలు వృధా అవుతున్నాయి. దీనిని గొప్పగా చెప్పుకోవడం.. ఇంటింటికీ సరఫరా చేయడం వంటి చర్యలు ప్రజాధనం వృధా చేయడం తప్ప మరోటి కాదు. ఇక తెలంగాణలో రైతుబంధు పేరుతో వ్యవసాయం చేయని వారికి కూడా సాయం అందించడం ద్వారా వేలకోట్లు వృధా చేశారు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులను అధికారంలోకి రాగానే తమ ఇష్టానుసారం ఖర్చు చేయడం దారుణం కాక మరోటి కాదు. అసలు రైతులను గుర్తించి ..పంటలు వేస్తున్నారా లేదా అని చూసి వారికి మాత్రమే సాయం చేయాలి. ఇకపోతే ఎపిలో సిఎం జగన్ డబ్బులను పంచడంలో ఆరితేరారు. నగదు బదిలీని నిరాఘాటంగా సాగిస్తూ ఇదే అభివృద్ధి అని నమ్మబలుకు తున్నారు. దీనికి విరుగుడుగా టిడిపి అధినేత చంద్రబాబు కూడా అంతకు మించి అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. అధికారంలోకి వస్తే అన్నీ ఉచితంగా ఇస్తామని చెబుతున్నారు. ఇంతకాన్న దారుణం ఉంటుందా అన్నదే ఆలోచించాలి. నిజానికి రాష్ట్రాలు ఇచ్చే ఉచిత హామీలను కంట్రోల్ చేయలేమని ఎన్నికలసంఘం తేల్చి చెప్పింది. దీనిని ఎవరు కంట్రోల్ చేయాలి. దీనిపై అజమాయిషీ ఎవరికి ఉండాలి. రాష్ట్రాలు ఇలా డబ్బులను పంచుతూ దానకర్ణుడిలా పోజులిస్తున్న నేతలను అడ్డుకునే దెవరు అన్నది ఆలోచనచేయాలి. కేంద్రమే దీనిని తమ పరిధిలోకి తీసుకోవాలి.రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు.. ఈ రెంటిని అనుసంధానిస్తూ ముందుకు సాగాలి. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భం గా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పు దోవపడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. ఆయా రాష్ట్రాల ఆర్థిక స్థితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షించుకునే అవకాశాలు ఉండాలి. రాష్ట్రాల బాగోగులు, సమస్యలు ప్రధాని నేరుగా చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశలను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు,విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్దన్న తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరుకాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. అలాగే కేంద్ర రాష్ట్రాల మధ్య ఉన్న అధికారిక సంబంధాలు వేరు. ఆర్థిక సంబంధాలు వేరు. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. పార్టీలు ఏవైనా అధికారంలో ఉన్నది ఎవరైనా కేంద్రంతో నిరంతరాయంగా అనుసంధానం అవుతూనే ఉండాలి. కానీ ప్రాంతీయ పార్టీల నేతలు తాము అనుకున్న పథకాలను అమలు చేస్తూ ఓటుబ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. దీనిని అడ్డుకునేదెవరు అన్నది దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. ఈ క్రమంలో ఆర్థిక క్రమశిక్షణ తప్పుతున్న వారిని కట్టడి చేయాల్సిందే. ఏ పథకమైనా చర్చించి తగు సూచనలు చేయాల్సిన బాధ్యత కేంద్రానికి ఉండకుంటే.. రాష్ట్రాలు దివాళా తీస్తాయని గుర్తించాలి. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్ల పాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించుకో లేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. అందుకే ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో బిఆర్ఎస్ నాయకత్వం విఫలమైంది. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలతో ప్రజలు కుటంబ పాలనక్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. ఈ క్రమంలో ఉచిత పథకాలు, డబ్బుల పందేరాలను ప్రకటించే నేతలను దూరం పెట్టాలి. అలాంటి నాయకులకు ఓటేస్తే మనకే ప్రమాదం అని గుర్తించాలి.

## పారిశుధ్య నిర్వహణా లోపంతో సమస్యలు

రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా కారణంగా ఇప్పుడా భయం తగ్గింది. అయితే కరోనా వల్ల ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడుతున్నారు. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. అయితే కరోనా కారణంగా ప్రజలకు గుణపాఠం వచ్చినా.. మళ్లీ పాతపద్ధతులనే అవలింబిస్తున్నారని చెప్పాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా



కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే వ్యాధులు ప్రబలు తున్న విషయం సుస్పష్టం. అపరి శుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందో ళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరు తున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టా లన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదు. ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించు కోవాలి. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలం. కాలువల్లో వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచిపోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి.

### ఫార్మా-డీ డాక్టర్ పట్టా పుచ్చుకొని ఏం లాభం.......?

# నడి చౌరస్తాలో యువత..!

భారతదేశంలో ఆరోగ్య ప్రణాళిక 1938లో ఆరంభమైంది. బ్రిటిష్ ప్రభుత్వం సర్ జోసఫ్ భోరె అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేసింది. భోరే కమిటీ గా దాన్ని పిలిచారు. దేశంలో ఆరోగ్య పరిస్థితులు, ఆరోగ్య సంస్థల గూర్చి వాస్తవ పరిస్థితి సర్వే చేయటానికి ఆ కమిటీ ఏర్పాటైంది. 1946లో కమిటీ నివేదిక సమర్పించింది. డబ్బు చెల్లించే శక్తిలేదన్న కారణంతో ఏ వ్యక్తికీ వైద్య సంరక్షణ అవకాశాన్ని నిరాకరించరాదన్న సూత్రం దీనికి ప్రాతిపదిక. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువలో ఉంచాలనీ, వైద్య సర్వీసులు ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ ఉచితంగా అందాలనీ, డాక్టర్ సామాజిక ఫిజిషియన్ గా ఉండాలనీ, ఆరోగ్యం, అభివృద్ధి పరస్పర ఆధారితాలని కూడా ఈ కమిటీ పేర్కొన్నది.

భారత రాజ్యాంగం ప్రకారం కూడా తన ప్రజల ఆరోగ్య స్థాయిలను మెరుగుపరిచే బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించాలి. మద్యపానం, మాదక ద్రవ్యాలకు దూరంగా ప్రజలుండేలా తగు చర్యలు ప్రభుత్వాలే చేపట్టాలి. "జీవించే హక్కు ప్రతి వారి "ప్రాథమిక హక్కు" అనీ, తద్వారా "ఆరోగ్యం" కూడా ప్రజల ప్రాథమిక హక్కుగా పరిగణింపబడుతుందని సుప్రీంకోర్టుతో సహా వివిధ న్యాయస్థానాలు పలు సందర్భాలలో స్పష్టం చేశాయి. ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 21 ప్రకారం కూడా ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యతగా ఉన్నది. ఆర్టికల్ 39 ప్రకారం పిల్లలకు, కార్మికులకు ఆరోగ్య రక్షణ కల్పించాలి. పని ప్రదేశంలో న్యాయమైన మానవత్వంతో కూడిన పని పరిస్థితులు కల్పించాలని ఆర్టికల్ 42 సూచించగా, పౌష్టికాహారాన్ని అందించడం, నివాసయోగిత ప్రాంతాల్లో ప్రజలు నివసించేలా చూడటం ద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చేలా కృషి చేయాలని ఆర్టికల్ 47 నిర్దేశించింది. పర్యావరణాన్ని కాపాడటం, తద్వారా కాలుష్యం వల్ల వచ్చే వ్యాధులను అరికట్టాలని ఆర్టికల్ 48-ఎ స్పష్టం చేస్తోంది. అంటే, ఈ అన్ని అంశాల ఆధారంగా ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యతే అని స్పష్టమవుతోంది. కానీ, నేటికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా మారుమూల గ్రామీణులకు ఇంకా ఆధునిక వైద్యం గురించి తెలియదంటే ఏ స్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలున్నాయో మనకు అర్థం చేసుకోవచ్చు. వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయడానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నామని పాలకులు గొప్ప ప్రచారం చేసుకుంటున్నా వాస్తవం మాత్రం వెక్కిరిస్తూనేవుంది.

వైద్య సేవలు అందించడంలో ప్రపంచంలోని 191 దేశాల్లో మన స్థానం 112గా ఉంది. ఏ దేశం అభివృద్ధికైనా పునాదులు విద్య, వైద్య రంగాలే. కానీ మన దేశంలో మూడు లక్షల మంది పసికందులు పుట్టిన రోజునే మరణిస్తున్నారు. 12లక్షల మంది మొదటి పుట్టిన రోజు జరుపుకో కుండానే మరణిస్తున్నారు. ఐదు



సంవత్సరాలలోపు మరణించే పసివారు ప్రతి వెయ్యి మందికి 94మంది ఉన్నారు. ప్రతి పది వేల జనాభాకు కేవలం ఐదు మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారు. అదే మన పొరుగున్న ఉన్న చైనాలో ప్రతి పది వేల జనాభాకు 30మంది డాక్టర్లు ఉన్నారు. ఎస్కార్ట్ హార్ట్ ఇన్స్టిట్యూట్ సర్వే ప్రకారం...భారతదేశంలో 2024 సంవత్సరంలోగా 10లక్షల డాక్టర్లు 50లక్షలు నర్సింగ్ సిబ్బంది కావాలి. కానీ అందుకు చర్యలేవీ..?

2008లో భారత ప్రభుత్వం నేతృత్వంలోని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫామ్-డీ కోర్సు ప్రవేశపెట్టింది. ఆరు సంవత్స రాల ఈ ఫామ్డ్ ప్రోగ్రామ్ను ప్రీ-పిహెచ్ఎ, పోస్ట్-గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్ డాక్టరేట్ అంటారు. భారతదేశంలో క్లినికల్ ఫార్మసీ సేవలను మెరుగుపరచడానికి ఇది ప్రవేశపెట్టబడింది. రోగి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థతో ప్రత్యక్ష సంబంధంలో ఉన్న ఏకైక ఫార్మసీ సేవ ఇది. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోటానుప్రకటిస్తామని ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు ఈ కోర్సు చేయడానికి పెద్ద ఎత్తున క్యూకట్టారు. 2008 సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఫార్మా-డీ కోర్సు ప్రారంభమైంది.

మన రాష్ట్రంలో కోర్సు ప్రారంభ దశలో ప్రభుత్వం 284 కళా శాలలకు అనుమతి మంజూరు చేసింది. వీటిలో ఒక్క తెలం గాణ స్టేట్లోనే 69 ఫార్మా-డికాలేజ్లకు పర్మిషన్ ఇచ్చింది. ఒక్కో కళాశాల నుంచి ప్రతీ ఏటా 40 మంది విద్యార్థులు పాసవుట్ అవుతున్నారు. ఇలా 2014లో మొదటి బ్యాచ్ను పూర్తి చేసుకోగా.. ఇప్పటివరకూ 9 బ్యాచ్లు ఫార్మా-డీ కోర్సును పాస్ అవుట్ చేసుకున్నాయి. దాదాపు 20 వేల మంది విద్యార్థులు ఇప్పటి వరకు ఫార్మా-డీ విద్యనభ్యసించారు.

కానీ, ఆరేండ్ల ఫార్మా-డి కోర్సు పూర్తి చేసిన వారికి వారి చదువు తగ్గట్టు ఉద్యోగాలే లేవు. నాలుగేండ్ల బీఫార్మసీ చేసిన వారికి ఉన్న గుర్తింపు కూడా ఫార్మా డీ ఆరు సంవత్సరాలు చేసిన వారికి లేకపోవడం విచారించదగ్గ విషయం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి ఆస్పత్రిలో సాధారణ విభాగాల్లో కచ్చితంగా క్లినిక్ ఫార్మసిస్ట్ ఉండాలి. దీనిని దృష్టిలో పెట్టుకునే కేంద్రం డాక్టర్ ఆఫ్ఫార్మసీ(ఫార్మా-డి) కోర్సును 2008లో ప్రవేశపెట్టింది. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పర్యవేక్షించే ఆరేండ్ల వ్యవధి ఉన్న ఫార్మాడీ కోర్సుకు ఎంబిబిఎస్. కి సమాన హెూదా ఉంటుందనే భావనతో వందలాదిమంది కోర్సులో చేరారు. ప్రవేశాల సమయంలో ఒక్కో విద్యార్థి నుంచి 6లక్షల నుంచి 18లక్షల వరకు డొనేషన్ రూపంలో, ఏటా 1.5 నుంచి 3లక్షల వరకు ఫీజు రూపంలో ఈ ఫార్మాడి కళాశాలలు వసూలు చేస్తున్నాయి. ఇక ఫార్మా-డి కోర్సు పూర్తి చేసిన పిబి విద్యార్థులు 2014లో బయటకు వచ్చారు. అయితే ఫార్మా డీ అర్హతతో ఏ ఒక్క సంస్థ కూడా ఇంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టడం లేదు. కోర్స్ పూర్తి చేస్తే ప్రభుత్వ



ఉద్యోగం తప్పక వస్తుందని భావించారు. ఒకవేళ సర్కార్ నౌకరి రాకున్నా.. రిజిస్టర్డ్ ప్రైవేట్ అసుపత్రిల్లో క్లినికల్ ఫార్మాసిస్టులుగా చేరి ప్రజలకు సేవ చేయడంతో పాటు.. తమకు ఉపాధి లభిస్తోందని భావించారు.

ప్రభుత్వం నియమించే డ్రగ్స్ ఇన్స్పెక్టర్గా, ఆసుపత్రుల్లో క్లినిక్ ఫార్మసిస్టా, వైద్య పరిశోధన ఔషధ ప్రమాణాల పర్యవేక్షణలో, వైద్య కళాశాలలో పార్మాకో విజిలెన్స్ విభాగంలో, రోగుల కౌన్సిలింగ్ కేంద్రాలు, టెలి ఔషధ కేంద్రాలలో, డి ఆడిక్షన్ కేంద్రాలలో, డ్రగ్ పాయిజన్ సమాచార కేంద్రాల్లో, ఫార్మాడి కళాశాలల్లో బోధనలకు ఈ కోర్సు పూర్తి చేసిన వారు అర్హులు.

కానీ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రమాణాల అమలుకు ప్రభుత్వం ఎలాంటి నియామకాలు చేపట్టకపోవడంతో వడంతో ఈ విద్యార్థులకు ఎక్కడా ఖాళీ కనిపించలేదు. నియామకాలు జరగడం లేదు. దీంతో ఈ కోర్సు పూర్తి చేసిన వారు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. నూతన కోర్సులను ప్రారంభించే సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం తప్పనిసరి. లేకుంటే పట్టాలు చేతపట్టిన విద్యార్థులు రోడ్డున పడడం ఖాయం. సరిగ్గా ఫార్మా డి విద్యార్థుల విషయంలో ప్రస్తుతం ఇదే జరుగుతోంది.

కొత్త కోర్సులు అమల్లోకి వస్తే లాభాలు దండుకోవడమే కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాల లక్ష్యం. ఆ మేరకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో పలువురు ఇలాంటి కోర్సులు ప్రారంభించడంలో ప్రభావితం చేస్తారనీ, ప్రభుత్వాలు అందుకు వంత పాడతాయనీ ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల్లో అంతర్భాగంగానే ఈ కోర్సుల నిర్వాహణ అమలులోకి వచ్చింది. ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి దేశంలోనే కాదు, విదేశాల్లో సైతం మంచి ఉన్నత అవకాశాలు ఉన్నాయని కళాశాలల యాజమాన్యాలు ఊదరగొడుతున్నాయి. ఎంసెట్ కౌన్సిలింగ్ ద్వారా సీట్ల భర్తీ జరగడం, విశ్వవిద్యాల యాల అనుబంధ కళాశాలలలో తరగతులు, పరీక్షలు జరుగు తుండటంతో తల్లిదండ్రులు కూడా విద్యార్థులను లక్షలు పోసి చదివిస్తున్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా వెలువడింది లేదు. ఫార్మా- డి కోర్సు గురించి వైద్య విద్య సంచాలక కార్యాలయంలో సంప్రదిస్తే బోధన ఆస్పత్రిలో వీరి సేవలు అవసరం లేదని పేర్కొన్నాయి. 2014 నుంచే ఫార్మా-డి పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం క్యాడర్ను క్రియేట్ చేయాలని అభ్యర్థులు సర్కార్ పెద్దలకు వినతి పత్రాలు అందిస్తూ వచ్చారు. మంత్రులు, ఇతర అధికార పార్టీ నేతలపై ఒత్తిళ్లు పెంచారు. అయితే ఫార్మా- డి అభ్యర్థుల ఒత్తిళ్లకు సానుకూలంగా స్పందిం చిన గత తెలంగాణ సర్కార్.. 2015లో ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఫార్మా-డి చదివిన విద్యార్థులకు ఏం ఉద్యోగాలు ఇవ్వొచ్చొ రిపోర్టు ఇవ్వాలని కమిటీకి సూచించింది. అయితే కమిటీలో సభ్యులుగా ఉన్న డీఎంఈ రమేష్ రెడ్డి ఒక విధంగా ప్రభుత్ వాన్ని తప్పుదోవ పట్టించి.. క్యాడర్ క్రియేషన్, ఆసుపత్రుల్లో క్లినికల్ పోస్టుల ఏర్పాటుపై స్పష్టత రాకుండా ఫార్మా-డీ అభ్యర్థుల పొట్టకొట్టే పని చేశారు. ఇక గత

సర్కార్ నిర్వాహకంతో విసిగిపో యిన ఫార్మా-డీ అభ్యర్థులు ప్రభుత్వంపై మరింత ఒత్తిడిని పెంచడం ప్రారంభించారు. 2018లో హైదరాబాద్ .ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఆందోళన నిర్వహించారు.

### కేంద్ర మార్గదర్శకాలను అమలు చేయని గత రాష్ట్ర సర్కార్

మరోవైపు ఫార్మా-డి అభ్యర్థుల సాదక బాధకాలను పరిశీలించిన కేంద్ర సర్కార్.. గతే డాది ఓ కొత్త గెజిట్ ను విడుదల చేసింది. 2015లో ఇచ్చిన సెంట్రల్ గెజిట్కు 2021లో సవరణ చేసింది. 2015లో సీనియర్ పార్మాసిస్ట్, చీఫ్ పార్మాసిస్ట్, డ్రగ్ ఇన్స్పెక్టర్ పోస్టుల గురించి మాత్రమే ప్రస్తావించింది. అయితే 2021లో ఇచ్చిన గెజిట్లో దానికి సవరణ చేస్తూ.. క్లినికల్ పార్మాసిస్ట్ పదాన్ని పొందుపర్చింది. తాము ఇచ్చిన ఆదేశాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆడాప్ట్ చేసుకోవాల్సిందిగా వెల్లడించింది. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా కేంద్ర సర్కార్ చేసిన సూచనను తెలంగాణ ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు వైద్య శాఖలో క్లినికల్ పార్మాసిస్ట్ పోస్టులకు సంబంధించి క్యాడర్ను క్రియేట్ చేయాల్సి ఉన్నప్పటికీ పెడచెవిన పెట్టింది. దీంతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్లినికల్ పార్మాసిస్టులు ఉండాలనే నిబంధనలకు సంబంధించిన ఆదేశాలు కూడా జారీ చేయలేదు. అయితే ఇదే విషయాన్ని గత ప్రభుత్వం కేసీఆర్ తనయుడు, మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకుపోగా..ఆయన డీఎంఈ రమేష్ రెడ్డితో చర్చించి డిప్లొమా చేసిన విద్యార్థులు పోటీ పడే గ్రేడ్-2, గ్రేడ్-1 పార్మాసిస్ట్ పోస్టులకు అర్హత కల్పించే విషయంలో ఆలోచిస్తామని చెప్పి గతంలో చేతులు దులుపుకు న్నారు.

ఇక తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఫార్మసీ ఇండస్ట్రీ వస్తున్న తరుణంలో వీరిని మాత్రం తీసుకోకపోవడం కారణ మేంటంటే ఆ ఫార్మసీ మాఫియా ఫామ్ డి డాక్టర్లను తీసుకుంటే మా మందులు తక్కువ రాస్తారని వారి వ్యాపారానికి అడ్డుకట్టు వేస్తారని రోగికి సరైన మందులు ఇవ్వడంలో ఫామ్ డి డాక్టర్లు సరైన సూచనలు చేస్తారని మా మందులు అమ్ముడుపోవని అలాగే మెడికల్ కాలేజ్ ఎంబిబిఎస్ డాక్టర్లకు వన్నె తగ్గుతుందని వీరిని ముందుకు తీసుకు రాకపోవడం ఫార్మసీ మాఫియా ఉందని మేధావులు అనుకుంటున్నారు.

చదువుకోడానికి అప్పులు చేసిన విద్యార్థులు ఆవేదనతో రోడ్డెక్కారు. అయినా విషయమై ప్రభుత్వాలు స్పందించక పోవ డంతో విద్యార్థులు ఆత్మహత్యలే శరణ్యమని భావించే పరిస్థితి నెలకొంది. తమ పట్టాలకు గుర్తింపునిచ్చి ఉద్యోగాలు కల్పిం చాలని కోరుతున్నారు. కానీ ప్రభుత్వానికి కోర్సులు ప్రవేశపెట్టడంలో ఉన్న ఉత్సాహం వీరికి ఉద్యోగాలు కల్పిండంలో లేకపోవడం విచారకరం.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా డీ( డాక్టర్లు) ను వారి సేవలను ఆసుపత్రుల్లో కానీ బస్తీ దవాఖాన లో కానీ లేదా వారికి ప్రాక్టీస్ చేసుకునేందుకు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మ్- డి వైద్యులకు అవకాశం కల్పించాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుకుందాం.

### ఫార్మా-డి డాక్టర్స్ డిమాండ్స్ ఇవే..

1. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రినందు క్లినిక్ ఫార్మాసిస్ట్ క్యాడర్ను ప్రారంభించాలి.
2. ప్రతి 30 పడకల ఆసుపత్రినందు ఫార్మాసిస్ట్ను నియమించాలి.
3. ప్రతి జిల్లాలో ఫాయిజన్ ఇన్ ఫర్మేషన్ సెంటర్ను ఏర్పాటు చేయాలి. రెగ్యులేషన్- 2015 యాక్ట్ను వెంటనే అమలు చేయాలి.
4. తెలంగాణ రాష్ట్రంలో ఫార్మసీ ప్రాక్టీస్
5. నాకో, ఎన్సీడీసీ, ఆర్ఎన్టీపీసీ మరియు అన్ని జాతీయ ఆరోగ్య పథకాల్లో ఫార్మసీ డాక్టర్లను నియమించాలి.
6. ప్రతీ ఆరోగ్య శ్రీ. ఈహెచ్ఎస్, సీజిహెచ్ఎస్ లకు అనుసంధానంగా ఉన్న ఆసుపత్రులకు క్లినికల్ ఫార్మాసిస్టులను నియమించేలా ఉత్తర్వులు ఇవ్వాలి.
7. డిహాడిక్షన్, రిహాబిటేషన్ సెంటర్లలో ఫార్మ్- డి వైద్యులను నియమించాలి.
8. ఫార్మ్-డి కోర్సును వెంటనే టెక్నికల్ వర్సిటీ పరిధి నుంచి హెల్త్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలి.
9. ప్రతి టీచింగ్ హాస్పిటల్ నందు క్లినికట్ సెంటర్ను ఏర్పాటు చేయాలి.
10. బస్తీ ధవఖానాలలో ఫామ్ డి డాక్టర్లను నియమించాలి.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షులు
95508 44433

# కఠిన శిక్షల అమలుతోనే మార్పు సాధ్యం

దిశ చట్టాన్ని తీసుకుని వచ్చినా లైంగిక వేధింపులు, ప్రేమదాడులు ఆగడం లేదు. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. దిశ లాంటి ఓ పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం అనుకున్న వారు కూడా ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ ,మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా దిశ చట్టాన్ని రూపొందించారు. దీనిని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకొచ్చింది. ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా



క్రిమినల్ లా చట్టంలో మార్పులు చేసారు. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటు ద్వారా కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. ఎపి ప్రభుత్వం కఠిన చట్టంతో మహిళలకు భరోసా ఇస్తోంది. అయితే చట్టాలు ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. భయం కలిగేలా పోలీసులు వ్యవహరించాలని కూడా యువతులు కోరుకుంటున్నారు.

# లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తున్నాం..

**- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**



**కూకట్‌పల్లి, వెలుతురు:** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ లో గల ఓల్డ్ బాలాజీ నగర్ కాలనీ శ్రీ సంజీవని హనుమాన్ దేవాలయం నుండి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఘర్ ఘర్ పే భాజపా పేరిట ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో ఉన్న నేతలందరూ కలిసికట్టుగా పనిచేస్తున్నారని, మే 13వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఈసారి భారతీయ జనతా పార్టీకే పట్టం కడతామని ప్రజలు తమకు చెబుతున్నారని అన్నారు. మోదీ పాలనలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మరల అభివృద్ధి కొనసాగాలి అంటే బిజెపి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, సురేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, పద్మయ్య, శ్రీకర్ రావు, కొడిచెర్ల మహేందర్, వివిధ డివిజన్ అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజలంతా ప్రజా నాయకుడి వెంటే..**

**బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు..**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు గచ్చిబౌలి డివిజన్ గోపంపల్లి తండా నుంచి సుమారు 300మందితో ప్రజా నాయకుడి వెంటే తాము అని కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యమని సోమవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండీ కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళ నాయకులకు కార్యకర్తలకు టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎం.బి.సి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## విద్యా వ్యవస్థ లోపాలకి
# ఎవరు భాద్యులు?

**జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కుమారి యామినీ లక్ష్మి**



**హైదరాబాద్ ఏప్రిల్ 15 వెలుతురు:** తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా విద్యా వ్యవస్థ విఫలమైందని జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతి నిధి కుమారి యామినీ లక్ష్మి విమర్శించారు. ఎంతో మంది హైదరాబాద్ సిటీ కి వచ్చి మంచిగా చదివి ఉద్యోగాలు సంపాందించాలని ఎంతో ఆశగా వస్తుంటారు.. కానీ ఈ తెలంగాణ రాష్ట్రం లో విద్యా వ్యవస్థ ఎంతో అవస్థలు పాలు చేస్తుంది విద్యార్థులని.. గత ప్రభుత్వం లోపాలకి ఎంతో మంది విద్యార్థులు బలి అయ్యారని పెర్కొన్నారు. కొంత మంది ఆత్మ హత్యలు చేసుకుని చనిపోయారు.. వీళ్ళకి, విద్యార్థుల కుటుంబాలకి ఎవరు న్యాయం చేసారు? అని కుమారి యామినీ లక్ష్మి ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్రం లో జరుగుతున్న B. ED పరీక్షల పరిస్థితులు దుస్థితి లో ఉన్నాయని.. దానికి నిదర్శనం ప్రముఖ దుర్గా భాయ్ దేశ్ ముఖ్ కాలేజీ స్టాఫ్ నిర్లక్ష్యం వల్ల B.ED విద్యార్థుల హాల్ టికెట్స్‌లో జాప్యం, అవకతవకలు.. ఇవన్నీ పరీక్ష రాయపోతున్న విద్యార్థులకి ఆందోళన కలిగించే అంశాలు.. అసలు ప్రతీ సారి పబ్లిక్ సర్వీస్ ఎగ్జామ్స్ లో అవకతవకలు.. స్కూల్స్, కాలేజెస్ నిర్లక్ష్య ధోరణి.. ఎందుకు? ఎప్పుడు సరి చేసుకుంటారు? ఎప్పుడు మంచి ఉన్నత విద్య నీ అందిస్తారు అని గత ప్రభుత్వాల పని తీరుని ఖండించారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా వెంటనే స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే
# లక్ష్యంగా పనిచేయాలి..

**- వి.జగదీశ్వర్ గౌడ్**

**కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు...**



**శేర్లింగంపల్లి, వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ కి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు సోమవారం శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు మధులత, మరియు సీనియర్ నాయకులు బాలస్వామి, మోజెస్, పోశెట్టిగౌడ్, యాదగిరి, ఫారూఖ్, ఖాలీమ్, భిక్షపతి, రవీందర్, పుట్టం దేవి, సరిత, పర్వీన్, యస్మిద్, మహముదా వీరితో పాటు సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అగ్రవాసు, సంగమేష్, రాజు, అరుణ, బాలస్వామి సాగర్, తదితరులు పాల్గొన్నారు.





# చేవెళ్లలో లక్ష మెజార్టీ లక్ష్యం..

**బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలి..**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి..**

**టీపీసీసీ ఉపాధ్యక్షులు,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి వేం నరేందర్ రెడ్డి**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు చేవెళ్ల నియోజకవర్గం పార్లమెంట్ ఇంచార్జ్ వేం. నరందేర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు,చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి వేం.నరేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి అబజర్వర్, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమన్నారు.


బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలని,చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో గత 5 ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్దే ఎజెండాగా ముందుకు సాగుతున్న రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకు పైఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.

ప్రజాపాలనే కాంగ్రెస్ పార్టీ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**రైతులు, యువత, పేదలు, మహిళల అభ్యున్నతే లక్ష్యంగా**

# సంకల్ప పత్ర మేనిఫెస్టో ప్రవేశపెట్టడం హర్షణీయం

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**



**శేర్లింగంపల్లి వెలుతురు:** భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన సంకల్ప పత్ర మేనిఫెస్టో దేశ ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో మరో ఐదేళ్లు పరిపాలించాలనే సంకల్పంతో 14 ముఖ్యమైన అంశాలను పొందుపరిచి మరోసారి మోడీ దేశ ప్రజల హృదయాలను గెలుచుకోబోతున్నారని 2047 నాటికి వికసిత్ భారత్ తమ లక్ష్యమని కమలనాధులు చెబుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

సోమవారం మసీద్ బండ కొండాపూర్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ మేనిఫెస్టోలో యువతకు సాధికారత, రైతు సంక్షేమానికి మోడీ సంకల్పం, మహిళల అభ్యున్నతి, విశ్వబంధు, సురక్షిత భారత్, సమృద్ధ భారత్, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్, ప్రపంచ స్థాయి మౌలికోసతులు, ఈజ్ ఆఫ్ ఫీలింగ్, సాంస్కృతిక వికాసం, సుపరిపాలన ,స్వస్థ భారత్ ,అత్యుత్తమ శిక్షణ ,క్రీడా వికాసం, సంతులిత, అభివృద్ధి, సాంకేతిక వికాసం ,సుస్థిర భారత్ వంటి అంశాలను మేనిఫెస్టో పొందుపరిచి భారతదేశ ప్రజల మన్నలను పొందిన ఏకైక ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని తెలుపుతూ ఇవన్నీ అమలులోకి రావాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించవలసిందిగా ఓటర్ మహాశ్రయులను అభ్యర్థించారు.

# సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**నేను మీ అందరివాడిని.. ప్రజలకు సేవ చేసుకునే అవకాశం ఇవ్వండి..**

**కాంగ్రెస్‌కు ఓటు వేయండి.. అభివృద్ధికి సహకరించండి..**

**నాలుగవ రోజు ఇంటింటి ప్రచారంలో రంజిత్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్**



**శేర్లింగంపల్లి, వెలుతురు:** మీలో ఒకడిగా ఉన్నాను, స్థానికుడిగా ఉంటున్నాను. అందరికీ అందుబాటులో ఉంటాను, అందరి వాడిగా ఒకటై ఉంటాను ప్రజలకు సేవ చేసుకునే ఇచ్చి నన్ను ఆశీర్వదించండి' అని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగవ రోజు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపంపల్లి తండాలో నియోజకవర్గ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయ గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతకు, మహిళలకు ఏడాదికి లక్ష రూపాయలు ఇచ్చేలా కాంగ్రెస్ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని అన్నారు. వంట గ్యాసు, పెట్రోల్ ధరలను మోడీ ప్రభుత్వం విపరీతంగా పెంచిందన్నారు. మోడీ ఏజ్ కంటే ఎక్కువగా రూ.65 ఉన్న పెట్రోల్ రేట్ రూ.109కు పెరిగిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మరోసారి తనకు ఓటు వేసి ప్రజలకు సేవ చేసుకునే అవకాశం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళలు, యువకులు భారీగా పాల్గొన్నారు.

# తాగునీటి ఏర్పడితే సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ శశాంక**



**రంగారెడ్డి జిల్లా, వెలుతురు:** తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలుచేపట్టాలని, ఎక్కడైనా సమస్య ఏర్పడితే సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం డివిజన్ లోని మంచాల్, యాచారం మండలాలో వేసవిలో తాగునీటి సరఫరాకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత ఆర్.డబ్ల్యూఎస్ అధికారులు, మంచాల్, యాచారం మండల ఎంపీడీఓలు, ఏ.ఈలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవి కాలం ముగిసి, వర్షాలు వచ్చే వరకు తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలో తాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని అన్నారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఒకవేళ ఎక్కడైనా సమస్య తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు.

ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో తాగునీటి సరఫరా ఇబ్బందులు ఏర్పడే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు.

రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, తాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతిరోజు పర్యవేక్షణలో పంచాయతీ సెక్రెటరీలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అర్.డబ్ల్యూఎస్ ఈఈ రాజేశ్వర్ రావు, మంచాల్, యాచారం మండల ఎంపీడీఓలు, ఏ.ఈలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి నాడు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




**హైదరాబాద్ ఏప్రిల్ 15 వెలుతురు:** శ్రీరామ నవమి నాడు తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. కాగా శ్రీరామ నవమి శోభాయాత్రకు బిజెపి ఎంఎల్ఏ రాజా సింగ్ నేతృత్వం వహించబోతున్నారు. అధికారిక క్యాలండర్ ప్రకారం ఏప్రిల్ 17న(బుధవారం) ప్రభుత్వం సెలవుగా ప్రకటించింది. హైదరాబాద్‌లో రాజా సింగ్ రామనవమి శోభా యాత్రకు నేతృత్వం వహించనున్నారు. యాత్ర కోసం ఆయన ఇటీవల వాలంటీర్ మీటింగ్‌ను కూడా నిర్వహించారని భోగట్టా. సోషల్ మీడియాలో రాజా సింగ్ ధూల్ పేట్‌లోని ఆకాశ్ పురి హనుమాన్ మందిరం నుంచి ఏప్రిల్ 17న శ్రీరామ నవమి యాత్ర మొదలవుతుందని, స్వచ్ఛంద కార్యకర్తలు దీనిని విజయవంతం చేయాలని రాశారు.

# బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సమావేశం..

## నూతన అధ్యక్షుడిగా యాసారం శ్రీనివాస్.

**మేడిపల్లి వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 4వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొన్ని సమగ్రంగా



చర్చించడం జరిగింది.
డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడు యాసారం శ్రీనివాస్ , జనరల్ సెక్రటరీ కే. రాజేష్ ఖన్నా, వర్కింగ్ ప్రెసిడెంట్ చుంచు మల్లిఖార్జున్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు డివిజన్ పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

# అభయ వీరంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ...

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కమలమ్మ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయ వీరంజనేయ స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్



డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, జోగిపేట్ భాస్కర్, చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, రాజు పటేల్, నాగభూషణం, రామ స్వామి, జగదీష్,మల్లేష్ ,రమేష్ సాగర్, కటిక రవి ,సాయి, సత్తి బాబు , సత్యనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన...

**శేర్లింగంపల్లి, వెలుతురు:** తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు కొనసాగనున్నాయి. మాదాపూర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఫజల్ ఆధ్వర్యంలో ఇనార్బిట్ మాల్ లో సంస్థ నిర్వాహకులతో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వారికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.




అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే తీసుకోవలసిన చర్యలు కాపాడాల్సిన విధానాల పైన ఇనార్బిట్ మాల్‌లో పనిచేసే సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 సమాచారం అందించి తమకు తెలియజేయాలని సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని నివారించవచ్చని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జనావాసాలు ఎక్కువగా ఉండే చోట ఈ వారోత్సవాలను చేపడుతున్నామని ఎం.ఏ ఫజల్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులతో పాటు మాదాపూర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సామాజిక న్యాయాన్ని సమాధి చేసిన బిజెపి

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితుల పైన దౌర్జన్యాలు పెరిగిపోయినాయి.

## డిహెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**భూపాలపల్లి,వెలుతురు,ఏప్రిల్ 15:**
కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పైన దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పి ఎస్) భూపాలపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం పీక రవికాంత్ అధ్యక్షతన రవి నారాయణ రెడ్డి భవన్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారూపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ
సామాజిక న్యాయాన్ని సమాధి చేసే దిశగా బీజేపీ పాలన సాగుతున్నది. దేశంలోని నవరత్నాల వంటి ప్రధాన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్నది. ప్రయివేటురంగంలో రిజర్వేషన్లు ఉండవు. రిజర్వేషన్లు కోల్పోతే సామాజిక న్యాయముండదు. కేంద్ర బీజేపీ సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో ఉన్నత విద్యకు అట్టడుగు పేదలను దళితులను దూరం చేసే కుట్రకు ఒడిగట్టింది. నూతన విద్యా విధానంలో రిజర్వేషన్లు ఉండవు. మేనేజ్‌మెంట్ కోటాలోనే ప్రతిఒక్కరూ చేరాల్సిందే. కోట్ల రూపాయలు ఉన్నవారే ఉన్నత చదువు కొనుక్కుంటారు. దళితులకు ఉన్నత విద్య దక్కకుండా చేస్తున్నది. బీజేపీ ఈ పదేండ్ల కాలంలో దళితులపైన 300



రెట్లు దాడులు,దౌర్జన్యాలు పెరిగాయి. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా అభద్రతలో జీవిస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో ఇచ్చిన లెక్కల ప్రకారం 2018 నుంచి దళితులపై అత్యాచారాలలో బీజేపీ పాలిత రాష్ట్రాలు ముందు పీఠినే ఉన్నాయి. 2014 -15 నుండి 2019-20 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దళితులకు 7.51 లక్షల కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా, కేవలం 20.8శాతం మాత్రమే కేటాయించింది 2017-18 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దు చేసింది. 2019-20 నుంచి 2023-24 సంక్షేమ పథకాలలో కేవలం 10.6శాతం మాత్రమే దళితులకు కేటాయించింది. ఇందులో 3.3శాతం మాత్రమే ఖర్చు చేసింది. దళితులు అక్షరాస్యతలో సైతం నేటికీ వెనుకబడి ఉన్నారు. దేశం సగటు 73శాతం ఉండగా దళితుల్లో 66శాతం ఉన్నట్లుగా పేర్కొన్నారు. నూటికి 60 శాతం మంది దళితులకు గుంట భూమి లేదు. దళితుల్లో 2022 నాటికి నిరుద్యోగ రేటు 8.4 నమోదయింది. బీజేపీ మతం ప్రాతిపాదికగా దేశాన్ని ఏలాలనుకుంటోంది. ఈ సమావేశంలో రాసపల్లి భద్రయ్య, నేరెళ్ల జోసఫ్, పీక రవికాంత్, మరాటి కాంతారావు,పొన్నగంటి లావణ్య, దొంతుల రవీందర్, సకినాల మౌనిక, గాజుల మహేష్, గోనెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు:**
నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, నామినేషన్ల ప్రక్రియను సీసీ కెమెరాల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. చేవెళ్ళ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా రాజేందర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఈ నెల 18వ తేదీ నుంచి చేపట్టే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శశాంక ఏఆర్ఓ, ఏఈఆర్ఓలకు సూచించారు.
సోమవారం రాజేందర్ నగర్ ఆర్ఓ కార్యాలయంలో ఏఆర్ఓ, ఏఈఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ స్వీకరించే రోజు నుంచి ప్రక్రియ ముగిసేవరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు సూచికను ఏర్పాటు చేసి ఇతరులను ఎవరిని ప్రవేశించకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నామినేషన్ వేసే వారితో పాటు మరో నలుగురిని అనుమతించాలని సూచించారు. ఉదయం 11 గంటలకు ముందు, మధ్యాహ్నం 3 గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్క్రూటిని ఎప్పుడు, ఎక్కడ నిర్వహిస్తారనే సమాచారం అభ్యర్థులకు



తెలియజేయాలని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ల పూర్తి ప్రక్రియను సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫింగ్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయించుకోవాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియపై అధికారులకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, అదేవిధంగా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ దాఖలైనప్పటి నుండి అభ్యర్థుల వ్యయ సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అభ్యర్థుల వ్యయ వివరాలను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత, చేవెళ్ళ డిసిపి శ్రీనివాస్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారి సైదులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ వాటర్ ప్లాంట్‌లపై అధికారుల కొరడా..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌లో గత కొన్నేళ్లుగా భూగర్భ జలాలను తోడేస్తూ లక్షల లీటర్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ చలామణి అవుతున్న అక్రమ వాటర్ ప్లాంట్ లపై సోమవారం సంబంధిత విభాగం అధికారులు కొరడా ఝులిపించారు.
పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బస్తీ వాసులతో కలిసి గత ఆదివారం పెద్ద ఎత్తున చేపట్టిన నిరసన దీక్ష, అదే విధంగా వారం రోజుల తర్వాత తిరిగి సోమవారం ఏర్పాటు చేసిన బస్తి వాసుల సమావేశంతో అధికారులు స్పందించారు. సమావేశం జరుగుతున్న సమయం లోనే పాపిరెడ్డి నగర్ బస్తిలో అక్రమంగా కొనసాగు తున్న వాటర్ ప్లాంట్లను సీజ్ చేశారు.
అధికారుల నిబంధనలను అతిక్రమించి ప్లాంట్లను కొనసాగిస్తే చర్యలు తప్పవని అక్రమ వాటర్ ప్లాంట్ నిర్వాహకులను హెచ్చరించారు. అక్రమ ప్లాంట్లను సీజ్ చేయించడంలో తనకు సహకరించిన బస్తి వాసులందరికీ, అధికార సిబ్బందికి వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల తరఫున అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.
కార్యక్రమంలో బస్తీ ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు, ముదిరాజ్ ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అధ్యక్షుడు ధర్మారావు, ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్, బస్తీ వాసులు చర్ల రామకృష్ణారెడ్డి, శోభా రెడ్డి, కె.వి రాజు, అనంత రాములు, చంద్రయ్య, రాజు, ఐలయ్య, కొండూరు యాదగిరి, కిరణ్ , తిరుపతి రెడ్డి, కనక రెడ్డి, కేశవరెడ్డి , లక్ష్మి నారాయణ, సాయి రెడ్డి , అరుణ, లక్ష్మక్క, పద్మ, కె .పద్మ , కరుణ, లత, ప్రతాప్ రెడ్డి, శివ , శంకర్ రెడ్డి, సాయి, రవీందర్ రెడ్డి హనుమంత్ రెడ్డి, కనకారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి

**తుర్కయంజాల్, వెలుతురు:**
భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ఏఐసీసీ సెక్రెటరీ రోహిత్ చౌదరి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన సోమవారం నాడు మన్నెగూడ లోని ఓ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశనికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విచ్చేసి అనంతరం వారు మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి కార్యకర్త స్థాయి నుండి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి అని అలాంటి వ్యక్తిని మనం ఎంపీగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అయిందని ఇక పార్టీకి మందు కూడా లేదని అన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థికి కూడా తెలుసని భువనగిరిలో కార్ గెలవదని ఇక కాంగ్రెస్



పార్టీకి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిజెపితోనే మనకు పోటీ అని అన్నారు. నాకు ఇచ్చిన మెజారిటీ కంటే భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు . జిల్లా నాయకులు చల్ల నరసింహారెడ్డి, పట్నం జడ్పిటిసి మహిపాల్, సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, తుర్కయంజాల్ చైర్పర్సన్ అనురాధ రెడ్డి, పుర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్



లీడర్ కొశిక ఐలయ్య, నాయకులు మేతరి దర్శనం, పుల్లగూర విజయనందరెడ్డి, నరేష్ శేఖర్ గౌడ్, రేవల్ల యాదగిరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్‌గా
# బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం...

**పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం**

**బిఆర్ఎస్ ప్రచార వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ..**



**శేర్లింగంపల్లి వెలుతురు:** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసం వద్ద ఎన్నికల ప్రచార వాహనాలను కార్పొరేటర్లు మాధవరం రోజా దేవి రంగారావు నార్నే శ్రీనివాసరావు లతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. గల్లీ గల్లీ, వాడా వాడా ల తిరిగి ప్రచారం ముమ్మరం చేసి కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి బహుమతిగా అందజేస్తాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని ఈ సారి కూడా పార్టీ బిఆర్ఎస్ గెలవడం ఖాయం అన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందన్నారు.

కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడపకి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలిపారు. బీసీ అభ్యర్థికి టికెట్ కేటాయించడం కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారన్నారు. అందరూ సమిష్టి కృషితో పని చేసి అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భిక్షపతి ముదిరాజు, సంతోష్ రావు, కాశినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, రాము, జగన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు

**మేడిపల్లి వెలుతురు:** పీర్జాదిగూడ బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అధ్వర్యంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్పొరేటర్ పాశం శశిరేఖ భర్త పాశం బుచ్చి యాదవ్ సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మలిపెద్ది సుధీర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించాడు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు అమర్ సింగ్, నవీన్ రెడ్డి, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కవిడ కుమార్, సీనియర్ నాయకులు పాషం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే వేతనాలు చెల్లించాలి

**మంచాల, వెలుతురు:** లోయపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి గత 4 నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందీ పడుతున్నారు కావున వారికి తక్షణమే వేతనాలు








చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. వేతనాలను తక్షణమే చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గ్రామ పంచయితీ సిబ్బందికి బిఆర్ఎస్ కార్యకర్తలు ఎల్లప్పుడు మద్దతుగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జానయ్య గౌడ్, సదానంద గౌడ్, మారయ్య, గణేష్, లింగస్వామి, లోకేష్ నవీన్, సంపత్, అనిల్, కాటన్, మల్లేష్, కర్ణ నాయకులు పాల్గొనడం జరిగింది


# సిద్దిపేట నుంచి రైతుల పోస్ట్ కార్డు ఉద్యమం...

**హామీల అమలు కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ**

**సిద్దిపేట రూరల్, వెలుతురు ఏప్రిల్15:** సిద్దిపేట నుంచి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిందివినూత్న కార్యక్రమానికి రైతులు శ్రీకారం చుట్టారు గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు సిద్దిపేట నియోజకవర్గంలో సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్లో సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్లో చిన్నకోడూర్ మండలం మార్కెట్ యార్డ్లో రైతులు స్వచ్చందంగా సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉతరాలు రాశారు. కాంగ్రెస్ పారీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయక పోవడంతో రైతులు ఆవేదన చెందారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్ రెడ్డికి పంపారు. రైతులకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేసి తీరాలని కోరారు లేని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎణ్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్తాం అని రైతులు హెచ్చరించారు రైతులకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని సిద్దిపేట రైతులు డిమాండ్ చేశారు. సిద్దిపేట నుండి పోస్ట్ కార్డు ఉద్యమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డుల ద్వారా రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంతాలో నిరసన తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు హామీలు అమలు చేయాలి లేని పక్షంలో ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెపుతాం అని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డికి రైతులు పోస్ట్ కార్డు వేశారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు రైతు నాయకులు మద్దతు ప్రకటించారు







### ఓటుతో గుణపాఠం చెప్తాం

ఇకపోతే గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను అమలు చేసి తీరాలని లేఖలో రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.

1. వరి ధాన్యానికి ఇస్తానన్న బోనస్ రూ. 500
2. రైతు భరోసా రూ. 10వేలకి బదులు రూ. 15వేలు ఇవ్వాలి.
3. రైతు కూలీలకు ఇస్తానన్న రూ. 12వేలు చెల్లించాలి.
4. రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు మాఫీ చేయాలివీటితోపాటు రైతు బీమా వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా రూ. 25వేలు చెల్లించాలి అని లేఖలో సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతు సోదరులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు రాసి పంపారు.

ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ఎంపీ ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెపుతాం అని రైతులు హెచ్చరించారు.





## సీఎం రేవంత్‌కు పోస్ట్ కార్డుల ద్వారా
# ఆవేదన వ్యక్తం చేస్తున్న నంగునూర్ రైతులు

**నంగునూర్ మండలం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రైతులు...**

**హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంతా లో నిరసన తెలుపుతున్న రైతులు...**

**ఇచ్చిన మాట ప్రకారం రైతు హామీలు అమలు చేయాలి లేని పక్షం లో ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెపుతాం అని హెచ్చరిస్తూ.. సీఎం కు పోస్ట్ కార్డు వేసిన రైతులు...**

**రైతులకు మద్దతు పలికిన బిఆర్ఎస్ పార్టీ**

**ప్రజాప్రతినిధులు రైతు నాయకులు**

**నంగునూర్ మండలం, వెలుతురు ఏప్రల్15:** నంగునూర్ మండల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టుకార్డు ల ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈరోజు సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ లోని రైతులు మద్దతు ధర 500 వెంటనె ఇచ్చి రైతులను ఆదుకోవాలని రైతు రుణమాఫీ 2లక్షల రూపాయలను వెంటనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో వెయ్యాలని పెంచిన రైతుబంధు 15000 రూపాయలను రైతుల ఖాతాల్లో వెంటనె వెయ్యాలని పోస్ట్ కార్డ్ ల ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియజెయ్యడం జరిగింది. ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతుల యొక్క ఓట్ల ద్వారా తగిన బుద్ధి చెప్తామని తెలియజేసారు వారికి నంగునూర్ మండల భారస పార్టీ పక్షాన పూర్తి మద్దతు తెలియజెయ్యడం జరిగింది

- వరి ధాన్యానికి ఇస్తానన్న బోనస్ 500..
- రైతు భరోసా 10,000లకి బదులు 15000 రూపాయలు..
- రైతు కూలీలకు ఇస్తానన్న 12000..
- రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు..
- రైతు బీమా..
- వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా 25000

# గడప గడపకు బీజేపీ ప్రచారం

**కార్యక్రమాన్ని ప్రారంభించినా బొక్క బాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజేంద్రనగర్ అసెంబ్లీ రాజేంద్రనగర్ డివిజన్ ఊప్పర్‌పల్లిలో గడప గడపకు బిజెపి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది ఉప్పరపల్లి పోలింగ్ బూత్ నంబర్ 179 అండ్ 78 పోలింగ్ బూత్ లలో ప్రచారం నిర్వహించి పోస్టర్ కరపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్బంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ



మన పార్లమెంట్ అభ్యర్థి గెలుపే దిశగా పని చేయాలనీ అన్నారు
నరేంద్ర మోడీ ప్రభుత్వం నుండి పథకాలు పొందినటువంటి లబ్దిదారులను గుర్తించి మిస్డ్ కాల్ ఇప్పించాలి. అయోధ్య శ్రీరామ భవ్యమందిరంలో తొలి శ్రీరామనవమి సర్వజనులకు పర్వదిన సంబరం. ప్రతి హిందువుల కలను నెరవేర్చిన నరేంద్ర మోడీ కి కృతజ్ఞతగా ప్రతి గుడి దగ్గర ఫ్లెక్సీ వేయించి గుడి దగ్గర ఏర్పాటు చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గోనే శ్రీకాంత్ రెడ్డి ,తుంగ ఇంద్రారెడ్డి, పుస్తకాల నర్సింగ్ రావు, పవన్ ,కర్ణాకర్, మోహన్ రెడ్డి, అరవింద్ ,ముఖేష్, పెంటా రెడ్డి ,రాజ్పాల్ రెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు

# జహీరాబాద్‌లో బీజేపీ ఇంటింటి ప్రచారం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు అలె భాస్కర్**

**జహీరాబాద్, 15 ఏప్రిల్, వెలుతురు :** లోకసభ ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని చెన్నారెడ్డి నగర్ రాయల్ గ్రీన్ సిటీ నుండి సోమవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు అలె భాస్కర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 10 సంత్సరాల కాలంలో చేసినటునవంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

బీజేపీతోనే దేశ అభివృద్ధి అధారపడి ఉందని



తెలిపారు. జహీరాబద్ ఎంపీగా బీబీపాటిల్‌ను గెలిపించాలని కోరారు.
పార్టీ ముద్రించిన కరపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ ఘనాటి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహా కార్యదర్శి సుధీర్ బండారి, అసంబ్లీ కన్వీనర్ జనార్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్ స్వామి, ప్రదాన కార్యదర్శులు పాలింకర్ సంతోష్, రాఘవేంద్ర నాయక్, శ్రీనివాసగౌడ్, జిల్లా నాయకులు ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, అల్లాడి బకయ్య గుప్తా, అప్పం శ్రావణ్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ సురేష్ పూరి, ఉప్పాలా శ్రీకాంత్, సోమా అనిల్, ఈప్తి చందు, వేణు ఖడకే, సబనే శ్రీనివాస్, నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంప్స్ షురూ

**హైదరాబాద్ ఏప్రిల్ 15(వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమైనాయి. ప్రతి ఏడాది వేసవికాలంలో 45 రోజులపాటు వివిధ క్రీడాంశాలలో నిర్వహించి, ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించే స్పోర్ట్స్ అథారిటీ ఈ సంవత్సరం కూడా ఘనంగా వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ వేసవి శిబిరాలు సోమవారం నాడు ప్రారంభమైనాయి. జంట నగరాలలోని స్పోర్ట్స్ అథారిటీ స్టేడియాలలో సమ్మర్ క్యాంప్స్‌కు మంచి స్పందన లభిస్తుంది. ఈ శిబిరాల్లో ప్రతిభ చూపించిన మెరికల్లాంటి క్రీడాకారులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించేందుకు సాట్స్ చర్యలు తీసుకుంటుంది.

ఇదిలా ఉండగా, ఈరోజు సైక్లింగ్ వేలోడ్రంలో జరిగిన వేసవి శిబిరాలను స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ (పే అండ్ ప్లే) శ్రీలత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అడ్మినిస్ట్రేటర్ నందకిషోర్ గోకుల్, కోచులు సిబ్బంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.యాభై వేల విరాళం అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి

### - దాత రాజేశ్వర్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యుల కృతజ్ఞతలు

**నంగునూరు మండలం, వెలుతురు ఏప్రిల్15:**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జేపీ తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గా వీరాంజనేయ స్వామి ఆలయానికి రంగధాంపల్లి కి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. యాభై వేల విరాళం సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ. యాభై వేల విరాళాన్ని



అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతుగా సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరింతగా కృషి చేస్తానని చెప్పారు. ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందించిన దాత వంగ రాజేశ్వర్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా తనపై ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేపీ తండా తాజా మాజీ సర్పంచ్ భూక్యా భిక్షపతి నాయక్ సీనియర్ నాయకులు భూక్యా లక్ష్మణ్ నాయక్ కులం పెద్దమనిషి వీరా నాయక్ గౌరబోయిన రాజు మాలోత్ రమేశ్ మాలోత్ తదితరులు పాల్గొన్నారు.


## తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలి వేంద్రం

### ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో కూల్ చిల్డ్ మినరల్ వాటర్

**తూప్రాన్, వెలుతురు, ఏప్రిల్ 15:**
తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కూల్ చిల్డ్ మినరల్ వాటర్ తో చలి వేంద్రంను గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీమతి సురేఖ, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త లు ప్రారంభించారు. ప్రతి వేసవి కాలంలో తూప్రాన్ సుష్మా హాస్పిటల్ అధినేత సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ తన సొంత ఖర్చులతో మినరల్ వాటర్ ఏర్పాటు చేసి సుదూర ప్రాంతాల నుంచి





ఆర్టీసి బస్సు లలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసి ఎం.డి సజ్జనార్ ఆదేశాల మేరకు, డిపో మేనేజర్ శ్రీమతి సురేఖ గారి చొరవతో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ తూప్రాన్ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో చలి వేంద్ర%శీ% ఏర్పాటు చేసి తన ఉదారతను చాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ జానకిరామ్ సి.అర్, లయన్ బి.రవి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ బాబులాల్, కంట్రోలర్, ఆర్టీసి సిబ్బంది, లయన్స్ క్లబ్ సభ్యులు, సుష్మా హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన రాంరెడ్డిబావి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

### కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాట శ్రీనివాస్ గౌడ్

**గుమ్మడిదల, వెలుతురు ఏప్రిల్ 15:**
గుమ్మడిదల మండలం రాంరెడ్డిబావి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో పార్టీ లో చేరారు.







# కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

### మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అఖండ మెజార్టీతో గెలవడం ఖాయం : రఘునందన్ రావు

**తూప్రాన్ వెలుతురు ఏప్రిల్, 15:**
ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది అని మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పేదరికం, నిరుద్యోగం తగ్గించేందుకు, రైతులు, మహిళల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. సోమవారం ఉదయం తూప్రాన్ పట్టణంలో రోడ్ షో ఊరేగింపు నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ నుండి వినాయక్ నగర్, గాంధీ నగర్, క్రింది వాడ, గీతా మందిర్, అభ్యాస స్కూల్, వేంకటేశ్వర టాకీస్ మీదుగా శివాలయం, మున్సిపల్ ఆఫీస్, హైస్కూల్, ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కు చేరుకోగానే అక్కడే రోడ్డు పై ప్రచార వాహనం నుంచే ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. కేసీఆర్ పెద్ద కొడుకు అని నమ్మి పదేళ్ళు అధికారము ఇస్తే ఏంచేసిండు? అని ప్రశ్నించారు. తూప్రాన్ లో తిరుగుతుంటే వినతి పత్రాలు ఇస్తున్నారు. కనీసం ఆడపిల్లలు చదువుకోవడానికి డిగ్రీ కళాశాల కూడా మంజూరు చేయలేదు అని అన్నారు. సిద్దిపేట కు అన్ని మంజూరు చేసుకున్న హరీష్ రావు పదేళ్ళు అధికారంలో ఉండి కూడా తూప్రాన్ కు ఒక్క డిగ్రీ కళాశాల మంజూరు చేయించలేదనీ విమర్శించారు. ఇగ చిన్న కొడుకు రేవంత్ రెడ్డి వచ్చిండు. రూ. 4 వేల పెన్షన్ ఇస్తున్నడు ఏమైంది? ఇచ్చాడా అని అడిగారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 తారీఖున రూ. 2 లక్షల రుణ మాఫీ చేస్తున్నడు. చేసిండా అని అడిగారు. ఏమైంది నీ రుణమాఫీ రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 4 నెలలవుతుంది. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 లు ఇస్తన్నడు, ఇచ్చిండా అని అడిగారు. కాంగ్రెసోళ్ళు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ అని పెట్టిర్రు. వట్టిగా తిరిగి ఏంజేస్తరు? ఆటో డ్రైవర్ల పొట్ట కొట్టుడు తప్ప. అని అన్నారు. రాజ్ పుష్ప కంపెనీ పేరుతో రూ.100 కోట్ల కు ఏకరా



చొప్పున వెయ్యి కోట్లు పెట్టి పదెకరాలు కొనుగోలు చేసిన వెంకట్రామిరెడ్డికి అన్ని డబ్బులు ఎక్కడివి? అని అడిగారు. నేను ఎన్నికల్లోనే పోటీ చేయలేదు, డబ్బులు ఎలా పంచుతానని వెంకట్రామిరెడ్డి అంటుండు, కానీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పిండు అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచినమని, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పై చర్యలు ఎందుకు తీసుకోవట్లేదో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడనా? లేక చర్యలు తీసుకోకుండా, కొత్త ప్రభాకర్ రెడ్డి రాయభారం నడిపిస్తుండా? అని ప్రశ్నించారు. రూ.14 కోట్లకు భూమి అమ్మిన అని చెప్పి కాగితం రాయించుకుని, రూ.14 కోట్లు బలవంతంగా గుంజుకుంది కవిత అని సీబీఐ దగ్గర కవిత ఒప్పుకుంది అని పేపర్లలో వచ్చింది. ఇక్కడ శరత్ చంద్రారెడ్డి పిలుస్తలేరు, వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేస్తలేరు, కవితపై కేసు ఎందుకు నమోదు చేయట్లేదు రేవంత్ రెడ్డి అని అడిగారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలవనీయకుండా కుట్రలు పన్నుతున్నాయని అన్నారు. నేను మళ్ళీ చెబుతున్న వెంకట్రామిరెడ్డి గారు ఇవ్వన్నీ నేను చెప్పట్లేదు, అరెస్టయిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు తెలిపిండు అలాంటప్పుడు చర్యలు ఏవీ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాళ్ళాకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, నాచారం నరసింహ స్వామీ గౌడ్, వర్గల్ రాంరెడ్డి, అల్లాపూర్ యాదాగౌడ్, మనోహరబాధ్ మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ, కిష్టపూర్ సర్పంచ్ పోచయ్య, రామునిగారి మహేష్ గౌడ్, బిజెపి తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్, పెద్ద ఎలుక మధుసూధన్ రెడ్డి, కౌన్సిలర్ నర్సోజీ, మాసాయిపేట అంజ గౌడ్, మాజీ సర్పంచ్ శివ్వమ్మా, వాగుగడ్డ నరసింహ రెడ్డి, సంఖ్య యాదగిరి, జంగంపేట సాయిబాబాగౌడ్, పడాల్ పల్లి రమేష్ గౌడ్, కార్తీక్ గౌడ్, వినయ్, గట్టు అమర్ గుప్త, తాటి విఠల్, పల్లె మల్లేష్ యాదవ్, నాగుల పల్లి సిద్ధీరాములు యాదవ్ లతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## పదవి విరమణ సందర్భంగా శోభాదేవికి ఘనంగా సన్మానం

### మహత్మా జ్యోతి రావు పులే బిసి సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బీరెల్లి శోభాదేవికి అపూర్వ ఆదరణ

**వెలుతురు తూప్రాన్ ఎప్రిల్ 15:**
మహాత్మ జ్యోతీరావుపులే బిసి సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బీరేల్లి శోభాదేవి కి సోమవారం తూప్రాన్ లో పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సెక్రటరీ టి.తిరుపతి రెడ్డి, అర్.సి.ఓ ప్రభాకర్, కన్వీనర్ రజినీ లు హాజరై శోభాదేవి ని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభాదేవి సమర్థవంతంగా ఉద్యోగ విధి నిర్వహణలో మంచి పేరు గుర్తింపు తెచ్చుకొని నేడు పదవి విరమణ చేయడం ఒకింత భాధగా ఉన్నపటికీ ఉద్యోగ రీత్యా తప్పదని అన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగం నుండి వైదొలగి విశ్రాంతి తీసుకోవడాన్ని రిటైర్మెంట్ అంటారని అని అది నేడు శ్రీమతి శోభాదేవి ను వరించిందని శేష జీవితాన్ని సుఖ శాంతులతో మంచి ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆశీర్వదించారు. కాలం విలువ కొందరికేతేలుస్తుందని, కొందరు తెలుసుకునే లోపే పదవీ విరమణ చేయవలసి వస్తుందనీ తెలిపారు. పదవీ విరమణ అనేది ఉద్యోగం లో చేరిన ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని అన్నారు. ఇంతకుముందు, తక్కువ ఆయుర్దాయం , సామాజిక భద్రత లేకపోవడం మరియు పెన్షన్ ఏర్పాట్లు లేకపోవడం మూలంగా ఇబ్బంది పడ్డారని అలాంటిది ఇప్పుడు చట్ట సవరణతో పదవీ విరమణ ప్రయోజనాలను ముందుగానే



పొందుతున్నారని తెలిపారు.

ఈ రోజుల్లో చాలా అభివృద్ధి చెందినందున వృద్ధాప్యంలో పదవీ విరమణపై పెన్షన్‌లను అందించే విధానం కలిగి ఉన్నాయన్నారు. పెన్షన్‌తో పదవీ విరమణ కనీస హక్కుగా పరిగణించబడుతుందన్నారు. ఇది జాతీయ రాజ్యాంగాలలో హక్కు అని అన్నారు. ముందుగా సరస్వతి చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ప్రిన్స్ పాల్ శ్రీమతి బిరెల్లి శోభాదేవి, ఆమె భర్త శ్రీ అల్లానీ రవీందర్ గారు, పాఠశాల సిబ్బంది కే.కిరణ్, రమాదేవి, జ్యోస్న, పద్మ, శ్రవంతి, నవనీత, ధనలక్ష్మి, రమ్యకృష్ణ, ఇందిర, జ్యోతి, రమణ, భవాని, పిజికల్ డైరెక్టర్ వెన్నెల, అటెండర్ నాగరాణి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం...

### గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు

### యాంటీ నార్కటిక్స్ బ్యూరో రూపొందించిన వాల్పోస్టర్‌ను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్

**సిద్దిపేట, వెలుతురు, ఏప్రిల్ 15:**
తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కటిక్స్ బ్యూరో రూపొందించిన వాల్పోస్టర్‌ను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాం. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. గంజాయి, డ్రగ్స్ కేసులలో ఉన్న నిందితులపై నిఘా పటిష్టం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ గారు మాట్లాడుతూలి గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు నిరోధించేందుకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మారకద్రవ్యాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టీఎస్ నాబ్ తీవ్రంగా శ్రమిస్తుందన్నారు. గంజాయి మరియు



కల్తీకల్లును నిర్మూలిద్దాం మన సమాజాన్ని, మన ప్రజలను మననే కాపాడుకుందాం, గంజాయి మరియు కల్తీకల్లు అల్ప్రాజోలం, డైజోఫార్మా త్రాగడం వల్ల ప్రాణం పోతుంది ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. గంజాయి, డ్రగ్ మరియు కల్తీ కల్లు అల్ప్రాజోలం, డైజో ఫార్మా సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే ప్రజలు, పౌరులు స్టేట్ టోల్ ఫ్రీ నెంబర్ 8712671111, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100, డయల్ 100 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున డ్రగ్స్, గంజాయి సమాచారం అందించిన వారికి నగదు రివార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు.

తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి హోదాల్లో స్థిరపడాలని కలలు కంటున్నారు, కానీ కొంతమంది యువత గంజాయికి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు అయ్యి తమ యొక్క జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు వారి తల్లిదండ్రుల యొక్క కలలు కలలుగానే మిగిలిపోతున్నాయి. కావున యువత గంజాయికి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.



# అద్భుత కట్టడం ఫలక్‌నుమా ప్యాలెస్

## శతాబ్దాలు దాటినా తరగని ఆకర్షణ

## చారిత్రక వైభవం చాటుతున్న భవనం

ఇంద్రభవనం.. ముల్లోకాల్లో అంతటి అద్భుత కట్టడం లేదని పురాణాలు చెబుతున్నాయి. కానీ, మన హైదరాబాద్‌లో ఫలక్‌నుమా భవనం ఉంది. భూలోక ఇంద్రభవనంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫలన్‌నుమా ప్యాలెస్ నాటి నిజాం నవాబు కళావైభవానికి నిదర్శనం. రాచరిక దర్పానికి ఆ భవనం నేటికీ సజీవ సాక్ష్యం. నాడు నిజాం రాజు నివాసంగా ఉన్న ఈ భవనం నేడు ఖరీదైన ఏడు నక్షత్రాల హోటల్‌గా రూపాంతరం చెందింది. దేశ విదేశాల నుంచి వచ్చే ప్రముఖులు.. పర్యాటకులు ఒక్కసారైనా ఫలక్‌నుమా ప్యాలెస్‌ను తిలకించందే వెళ్లరు.

నిజాం కాలంలో రాచరిక కుటుంబాల్లో ఒకటైన పైగాహ్ కుటుంబీకులు ఫలక్‌నుమా ప్యాలెస్‌ను నిర్మించారు. హైదరా బాద్ సంస్థానాధీశుడిగా ఉన్న ఆరో నిజాం నవాబ్ మీర్ మహబూబ్ అలీ ఖాన్ బహదూర్‌కు మామ అయిన నవాబ్ విఖారుల్ ఉమ్రా ఇక్బాల్ ఉద్ దౌలా ఈ చారిత్రక కట్టడాన్ని నిర్మించారు. ఫలక్‌నుమా అనేది ఉర్దూ పదం. ఫలక్ అంటే ఆకాశమని... నుమా అంటే దర్పణం అని అర్థం. గుట్ట కింది నుంచి చూస్తే ఆకాశాన్ని అంటుతున్నట్లు భవనం కనిపిం చడంతో దీన్ని ఆ నామకరణం చేశారు. చార్మినార్ నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ప్యాలెస్ ముఖద్వారం ఉండగా... ప్రధాన గేటు నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఎత్తైన గుట్టపై ఈ ప్యాలెస్ ఉంది. 32 ఎకరాల విస్తీర్ణంలో ప్యాలెస్ ఆవరించి ఉండగా... సుమారు 60 ఎకరాల స్థలంలో ఈ ప్యాలెస్ ప్రహరీ ఆవరించి ఉండేది.

### తేలు ఆకారంలో...

ఫలక్‌నుమా ప్యాలెస్‌కు అప్పటి ప్రముఖ ఆర్కిటెక్చర్ నిర్మాణాకృతినిచ్చారు. ప్యాలెస్‌లో సుమారు 94 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంతో తయారైన మర్దానా (అంటే పురుషులు చర్చించే) హాలులో పరిచిన ప్రత్యేకమైన పాలరాళ్లు ఇటలీ నుంచి తెప్పించారు. ప్యాలెస్ మధ్యలో ప్రధాన భవనం, వంటగది, గోల్‌బంగ్లా, జెన్నామహల్‌తో పాటు దక్షిణ భాగం లో పట్టపు రాణుల గదులు, చెలికత్తెల క్వార్టర్లు నిర్మించారు. ఫలక్‌నుమా ప్యాలెస్ మొత్తం అరుదైన ఇటాలియన్ కళా కృతితో నిండి ఉంటుంది. ఈ రాజ భవనంలోని కిటికీలకోసం వినియోగించిన రంగురంగుల అద్దాలు నుంచి వచ్చే కాంతి గదులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఫలక్‌నుమాను పైనుంచి చూస్తే ఓ తేలు ఆకారంలో కనిపిస్తుంది. ప్యాలెస్ లోని అద్భుతాల్లో మర్దానా, వంటశాల, రాణుల గదులతో పాటు ప్రధాన రిసెప్షన్ గది ఒకటి. ఈ గదిలోని సీలింగ్‌కు ఇసుక, సున్నం, నీటితో కలిపిన డెకరేషన్స్ చూస్తే ఆ భవనా నికి బంగారం తాపడం చేసినట్లు కనిపిస్తుంది. ఈ ప్యాలెస్‌లో 60 విలాసవంతమైన గదులు, 22 విశాలమైన హాళ్లు ఉన్నాయి. ఈ ప్యాలెస్‌లోని భోజనశాలలో ఉన్న డైనింగ్ టేబుల్ ప్రపంచ ఖ్యాతి గాంచింది. ఇటీవల అమెరికా అధ్యక్షు ని కూతురు, సలహాదారు ఇవాంక, భారత ప్రధాని మోదీల తో జరిగిన విందులో ఇదే టేబుల్‌పై డిన్నర్ చేశారు. 101 మంది అతిథులు ఒకే కాలంలో చేసే డిన్నర్ టేబుల్ 108 అడుగుల పొడవు, 5.7 అడుగుల వెడల్పు, 2.7 అడుగుల ఎత్తున ఉన్నాయి. ఈ టేబుల్‌ను బంగారం, క్రిస్టల్‌తో తయారు చేశారు. ప్యాలెస్‌లో ఉన్న గ్రంథాలయంలో దేశం లోని అతి అరుదైన ఖురాన్ గ్రంథాలున్నాయి. ఇక్కడ ఉన్న బిలియర్డ్స్ టేబుల్ లాంటి టేబుల్ ప్రపంచంలో మరొక్కటి ఇంగ్లండ్‌లోని బకింగ్ హామ్ ప్యాలెస్‌లో మాత్రమే ఉంది. ప్యాలెస్ గోడలపై ఆయిల్ పెయింటింగ్‌లతో వేసిన ప్రము ఖుల ఫొటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్యాలెస్ నిర్మాణ దశలోనే విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలను ఉప యోగించారు. అప్పటి సాంకేతికతతో కరెంట్ ఉపయో గించారనడానికి దేశంలోనే అతిపెద్ద స్విచ్‌బోర్డు ఇక్కడే ఉంది. అప్పట్లో విద్యుత్ అందించడానికి బొగ్గు ఆధారిత యంత్రాలను ఉపయోగించేవారట. ఇంజన్‌బౌలి నుంచి మోటార్ల ద్వారా విద్యుత్ సరఫరా అందేదని చరిత్ర.

### 5 దశాబ్దాలకుపైగా నిజాం నివాసం

నిజాం కుటుంబీకులు ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే సుమారు ఐదు దశాబ్దాలకుపైగానే ఉన్నారు. 1950లో నిజాం ఇక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ ప్రదేశంలో ఎలాంటి అలజడి లేకుండా పోయింది. చివరిసారిగా 1951లో భారత రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ ఇక్కడ విడిది చేశారు. ఆ తర్వాత 50ఏళ్ల పాటు ఫలక్‌నుమా ప్యాలెస్‌ను నిజాంకాలం నాటి సెక్యూరిటీ గార్డులు కాపలాగా ఉన్నారు. 1995 ప్రాంతంలో పర్యాటక శాఖ తరపున కొన్ని రోజుల పాటు ప్యాలెస్ సందర్శనార్థం అనుమతి ఇచ్చారు. కొంత ఫీజు చెల్లించి లోపలికి ప్రవేశం కల్పించడంతో కొన్ని లక్షల మంది ప్యాలెస్‌ను సందర్శించారు. ఆ తర్వాత దాన్ని తిరిగి మూసివేశారు.

### తొమ్మిదేళ్లపాటు నిర్మాణం..

1884 మార్చి 3న ఫలక్‌నుమా ప్యాలెస్ పునాది పడింది. భవనం నిర్మించేందుకే తొమ్మిదేళ్లు పట్టింది. ప్యాలెస్ మాత్రం కొండపై ఉన్నప్పటికీ... అప్పట్లో ప్యాలెస్ ఆవరణ 300 ఎకరాలకు విస్తరించి ఉండేది. ఫలక్‌నుమా ప్రాంతంలో ఉన్న ప్రస్తుత బస్‌డిపో, న్యూ బస్టాండ్, ఫారూఖ్ నగర్‌బస్తీ, ఇంజన్‌బౌలి, చార్‌చమన్, అజంతా స్టూడియో, శంశీర్‌గంజ్ న్యూ రోడ్ వరకు వివిధ బస్తీలు ఏర్పాటైనా.. ఇవన్నీ ఒకప్పుడు ప్యాలెస్‌లో భాగమే. ప్రస్తుతం ఫలక్‌నుమా బస్‌డిపో ఉన్న ప్రధాన ద్వారం అప్పట్లో రాజభవనానికి ప్రధానద్వారంగా ఉండేది. ఇంజ





న్‌బౌలి ప్రాంతంలో ఉన్న బావి నుంచే ప్యాలెస్‌పైకి నీరు చేరేవి. అందుకే దానికి ఇంజన్‌బౌలి అని పేరు వచ్చింది.

### తాజ్ గ్రూప్‌నకు లీజు

2000కి ముందు సాధారణ ప్రజలకు ఈ ప్యాలెస్‌లోకి అనుమతి ఉండేది కాదు. తర్వాత ఈ ప్యాలెస్‌ను తాజ్ గ్రూప్ 30ఏళ్ల లీజుకు తీసుకుంది. ఆ తర్వాత ప్యాలెస్ ఆవరణలో మరింత ఆధునీకరించి విలాసవంతమైన హోటల్‌గా ఆధునీకరించింది. 2005 నుంచి ఆధునీకరణ పనులు ప్రారంభించిన తాజ్ గ్రూప్ వివిధ దేశాల నుం చి రప్పించిన ప్రత్యేక నిపుణులతో డిజైనింగ్ చేయించి సెవెన్ స్టార్ హోటల్‌గా రూపొందించారు. ఫ్రాన్స్ నుంచి తెప్పించిన అందమైన ఫర్నిచర్, హస్తకళా వస్తువులతో అలంకరించిన తర్వాత 2010 నవంబర్‌లో ఈ హోటల్ ప్రారంభమైంది. అంతకు ముందు ప్రభుత్వ కార్యక్రమాల కోసం ప్యాలెస్‌ను వినియోగించేవారు. ఇఫ్తార్ విందులు, ఆసియా దేశాల స్పీకర్ల సదస్సులాంటి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలకు వేదికగా ఉండేది. హోటల్‌గా మారిన తర్వాత ప్రముఖుల విందులు, విడుదులు, సల్మాన్‌ఖాన్ సోదరి వివాహం, జీఈఎస్ సమ్మిట్ ప్రతినిధుల విందు, ఇవాంక విజిట్, ప్రధాని మోడీ డిన్నర్‌లాంటి కార్యక్రమాలకు వేదికగా మారింది.

### ఎన్నో ప్రత్యేకతలు..

ఫలక్‌నుమా ప్యాలెస్ ఎన్నో ప్రత్యేకతలకు నిలయం... అప్పట్లోనే ఈ భవన నిర్మాణానికి రూ. 40 లక్షలు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. నిర్మాణం పూర్తయిన తర్వాత ఎన్నో చారిత్రక వస్తువులను అమర్చారు. ప్రస్తుతం ఇందులో ఉన్న ఓ అద్దం చాలా ప్రత్యేకమైనదని ప్రచారంలో ఉంది. ఈ అద్దం ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా వింతగా ఉంటుందని చరిత్రకారులు చెబుతారు. ప్యాలెస్‌పైకి ఎక్కి చూస్తే.. సగం హైదరాబాద్ కనిపిస్తుందంటే అతిశయోక్తి కాదు. చార్మినార్, మక్కా మసీదు, నౌబత్‌పహాడ్, టీవీ టవర్, గోల్కొండ కోటతో పాటు ఆధునికంగా నిర్మితమైన భవనాలు, కట్టడాలు, టవర్లు కనువిందు చేస్తాయి.

### సొంతం చేసుకున్న నిజాం

1893లో కట్టడం పూర్తయిన తర్వాత 189798 వరకు ఫలక్‌నుమా ప్యాలెస్‌ను సర్ విఖార్ వ్యక్తిగత నివాసంగా ఉండేది. ఆ తర్వాత దీని బాధ్యతలను హైదరాబాద్ రాజైన ఆరో నిజాంకు అప్పగించారు. అదీ నాటకీయ పరి ణామాల మధ్య జరిగిందని చరిత్రకారులు చెబుతారు. ఫలక్ నుమా ప్యాలెస్ కట్టడానికి విఖార్ వద్ద డబ్బులు లేక పోవడంతో దీని కోసం ఆయన అప్పులు కూడా చేశారట. అవి తీర్చడానికి ఆయనకు చాలాకాలం పట్టింది. ఆ సమయంలో ఆయన భార్య వికారుల్ ఉమ్రా ఇచ్చిన సలహా మేరకు మహబూబ్ అలీ పాషాను ఆహ్వానించగా ఆయన ప్యాలెస్‌ను చూసి మంత్రముగ్ధులయ్యారు. అక్కడి నుంచి కదిలేందుకు సైతం ఇష్టపడలేదు. వికార్ ఆర్థిక ఇబ్బందులు తీర్చడంతో పాటు ప్యాలెస్ నచ్చడంతో ఆయ న దానిని తన నివాసంగా మార్చుకున్నారని చెబుతారు. బ్రిటిష్ పాలకులైన కింగ్ ఎడ్వర్డ్స్, వైస్రాయ్ లార్డ్‌వేవెల్, భారతీయ ప్రథమ గవర్నర్ జనరల్ సి.రాజగోపాలచారి, తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లు ఈ భవనంలో ఒకానొక సమయంలో విడిది చేశారు.

## ‘అల్వార్’లో అన్నీ విశేషాలే!

రాజస్థాన్‌లోని అల్వర్‌కు ఓ ప్రత్యేకత ఉంది. 1855లో ప్రారంభమైన తొలి స్టీమ్ ఇంజన్ రైలు ‘ఫెయిరీ క్వీన్’ చివరి స్టేషన్ ఇది. మనదేశంలో ఇప్పటికీ పట్టాలపై పరుగెత్తుతున్న పురాతన రైలు ఇదే కావడం విశేషం. ‘ఫెయిరీ క్వీన్’లో న్యూఢిల్లీ నుంచి అల్వర్‌కు వెళ్లడం గొప్ప అనుభూతిగా పర్యాటకులు చెబుతుంటారు. ఈ రైలు 1909లో రిటైర్ అయినప్పటికీ, బాగుచేసి తిరిగి 1997 నుంచి నడుపుతున్నారు.



అల్వర్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది. అక్టోబర్, నవంబర్ మాసాల్లో అక్కడ ‘మత్స్య ఫెస్టివల్’ కన్నులపండువగా జరుగుతుంది. చుట్టూ కొండలు, చెరువులు, చారిత్రక కట్టడాలతో పురాతన పట్టణంలా కనిపించే అల్వర్‌లో మత్స్య కారులు ఎక్కువగా ఉంటారు. వారంతా ఎన్నో తరాలుగా సంప్రదాయంగా జరుపుకునే ఈ ఫెస్టివల్ కారణంగా అల్వర్‌ను ‘మత్స్య నగర’గా కూడా పిలుస్తారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌కు, దేశ రాజధాని న్యూఢిల్లీకి సరిగ్గా 150 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది అల్వర్. స్థానిక సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే ‘మత్స్య ఫెస్టివల్’ సందర్భంగా ఆళ్వార్ సరికొత్తగా ముస్తాబవుతుంది.

ఊరు ఊరంతా రంగులమయంగా మారుతుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో ఎక్కడ చూసినా ఎగ్జిబిషన్లు, ఆటలు, సంప్రదాయ గీతాలు, నృత్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. ముఖ్యంగా ‘రుమాల్ జాపట్టా’ (నేల మీద ఉన్న రుమాలు కోసం ఆడే ఆట), ‘రస్సా కస్సీ’ (మహిళలు ఆడే టగ్ ఆఫ్ వార్), ‘తీర్ అందాజ్’ (స్థానికంగా చేసిన విల్లంబులతో ఆడే ఆట) చూసేందుకు వేలసంఖ్యలో జనం గుమిగూడుతారు. ఇవన్నీ కూడా స్థానికుల సంప్రదాయంలో భాగమే అయినప్పటికీ వాటిని చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు.

ఈ సందర్భంగా రాజస్థాన్ ప్రభుత్వం ప్రత్యేకంగా ‘ధారోహార్’ అనే పురావస్తు ప్రదర్శనను కూడా ఏర్పాటుచేస్తుంది. పిల్లల కోసం చిత్రోత్సవం జరుపుతారు. అల్వర్ చుట్టుపక్కల పర్యాటక ప్రదేశాలకు కొదవే లేదు. అనేక కోటలతో పాటు ఆరావళి కొండ ప్రాంతంలో ఉన్న ‘సరిస్కా’ పులుల సంరక్షణ కేంద్రం చూసి తీరాల్సిందే!

## పర్యాటకులకు తెరుచుకున్న ద్వారాలు!

సౌదీ అరేబియా వెళ్లాలంటే అందరికీ కుదిరేది కాదు. అక్కడికి పనిచేయడానికి వెళ్లే ఉద్యోగులు, కార్మికులు, మక్కా మదీనా పుణ్యక్షేత్రాలను దర్శించే ముస్లిం మతస్థులకు మాత్రమే వీసాలు మంజూరు చేసేది సౌదీ ప్రభుత్వం. అందుకే ఆ దేశం కూడా తన నిబంధనలను సడలించింది. కింగ్‌డమ్ టవర్, రాయల్ ఎయిర్‌ఫోర్స్ మ్యూజియం... ఆ దేశంలో చూడటానికి ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. సంగీత విభావరులు, రేసింగ్, ఫుట్‌బాల్ లాంటి క్రీడా వేడుకలకు హాజరయ్యే అభిమానుల కోసం తొలిసారిగా ప్రత్యేకంగా ఈవీసా జారీ చేయనుంది సౌదీ ప్రభుత్వం. దీని పేరు ‘షరెక్’. సాంస్కృతిక, పర్యాటక రంగాల్లో ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి ఈవీసా ఉపయోగపడుతుందని సౌదీ భావిస్తోంది.




### ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

ఈ వీసాతో సౌదీలో ఎక్కడికైనా వెళ్లే అనుమతి ఉంటుంది. ఎలాంటి నిబంధనలూ ఉండవు. దీని ఖరీదు 170 డాలర్లు ( సుమారు రూ. 13 వేలు). దీనికి కోసం ఎంబసీల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఆన్‌లైన్‌లో మీ వ్యక్తిగత వివరాలు, పాస్‌పోర్టు కాపీని, పాస్‌పోర్టు ఫొటోను విదేశీ వ్యవహారాల శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అప్‌లోడ్ చేసి, ఈవీసా రుసుము చెల్లిస్తే చాలు. అన్ని వివరాలు పరిశీలించి, ఈవీసాను మీ మెయిల్‌కి పంపిస్తారు.



# కొత్తగా... పండగలా...

సంప్రదాయ వేడుక లేదా పండగ అనగానే పట్టు లంగా ఓణీ తలపుకు వచ్చేస్తుంది. ఎప్పుడూ ఒకే టైప్ డ్రెస్ కోడ్ అనే నేటితరానికి మరికొంచెం కొత్తగా, మరింత ఆకర్షణీయంగా ఉండేలా ఇలాంటి డిజైన్ లెహంగా, దుపట్టాలను ఎంపిక చేయచ్చు. అయితే, కలర్ కాంబినేషన్స్, అలంకరణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్లెయిన్ కలర్స్ అయినా కట్, కుట్టుతో ఇలాంటి కాంబినేషన్ ఆకట్టుకుంటుంది. సంప్రదాయ రంగులు అయితే పెద్ద పెద్ద ఆభరణాలు ధరించినా అందంగా కనిపిస్తారు. అదే, స్పెషల్ అనిపించే గ్రే, లైట్ క్రీమ్, సియాన్.. వంటి రంగులకు ఆభరణాల అలంకరణ అంతగా నప్పవు. డిజైన్‌లో ఉన్న తేడాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఇతర అలంకరణపై దృష్టి పెట్టాలి.







ఆకాశం నుంచి నక్షత్రాలు తెచ్చి అల్లినట్టుగా...భూమ్మీద ముగ్గులు తెచ్చి అద్దినట్టుగా... తోకాడించే గాలిపటాల నుగగనానికి పంపినట్టుగా...అంతా పండగలా.. కానీ, కొంచెం కొత్తగా! తెలుగింటి విరిబోణి కట్టు లంగా ఓణీ.

లేత గులాబీని తలపించే బీజ్ టుల్ లెహెంగా, దాని మీద ఆలోవర్ సీక్వెన్ వర్క్ అబ్బురపరుస్తుంటుంది. దీనికి లేత నీలం రంగు కట్‌వర్క్ దుపట్టా, సీక్వెన్ బ్లౌజ్ ఆకర్షణీయంగా రూపుకట్టింది.

గ్లాస్ బీడ్స్, ముత్యాలు, జర్దోసీల కలయికతో ఎంబ్రాయిడరీ చేసిన రా సిల్క్ లెహెంగా, జాకెట్టు గ్రాండ్‌గా కనువిందు చేస్తుంది. దీనికి రెడ్ కలర్ కట్‌వర్క్ నెటెడ్ దుపట్టా జత చేయడంతో చూపులను కట్టడి చేస్తుంది.

సంప్రదాయ వేడుకలకు చిరునామాగా నిలుస్తాయి ఎరుపు, పసుపు రంగులు. ఎరుపు రంగు రా సిల్క్ మీద సీక్వెన్స్ వర్క్, జియోమెట్రికల్ ప్యాటర్న్ బ్లౌ, కట్‌వర్క్ దుపట్టా లుక్‌ని అందంగా మార్చింది. బెల్ట్ భాగం ప్రత్యేకతను నిలుపుతోంది.

ఫాయిల్‌ప్రింటెడ్ రా సిల్క్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన లెహెంగా ఇది. దీనికిజర్దోసీ వర్క్ చేసిన బ్లౌజ్‌ని జత చేయడంతో యంగ్ లుక్‌ని మరింత ఆకర్షణీయంగా మార్చేసింది. ఇదే రంగు సీక్వెన్ కట్ వర్క్ దుపట్టాతో లుక్ మరింత ఆకర్షణీయంగా మారింది.

జర్దోసీ, గ్లాస్ బీడ్స్‌తో ఎంబ్రాయిడరీ చేసిన పసుపు లెహెంగా పండగ సమయంలో ధరిస్తే చూపు తిప్పుకోనివ్వదు. లెహెంగా అంచు రంగును పోలిన నీలాకాశపు కట్ వర్క్ దుపట్టా మింట్ రా సిల్క్ డిజైనర్ బ్లౌజ్ లెహంగాకి పర్‌ఫెక్ట్ మ్యాచ్.

ముదురు ఎరుపు లంగా, జాకెట్టు దానికి క్రీమ్ కలర్ దుపట్టా సరైన కాంబినేషన్. అయితే ఇందుకు ఫ్యాబ్రిక్ ఎంపికలో జాగ్రత్త తీసుకోవాలి. బీజ్ టుల్ లెహెంగా మీద ఆలోవర్ సిక్వెన్ వర్క్, జియోమెట్రికల్ ప్యాటర్న్ బ్లౌజ్, కట్‌వర్క్ నెటెడ్ దుపట్టా కళను రెట్టింపు చేస్తుంది.



## లక్ష్మీ కాసుల గలగలలు

**ప్రతీ ఏటా కాసు**

శ్రావణమాసం వ్రతానికి ప్రతియేటా లక్ష్మీ కాసును కొనడం ఆనవాయితీగా ఉంటుంది చాలామందికి. ఈ కాసులు కొన్ని పోగయ్యాక వాటితో సింపుల్ డిజైన్స్ చేయించుకోవచ్చు. ఇవి ప్లెయిన్ శారీస్, అనార్కలీ వంటి వాటి మీదకూ ధరించవచ్చు.

**మామిడి కాసులు**

మామిడి పిందెల రూపంలో ఉండే కాసులను కూడా ఇప్పుడు తయారు చేస్తున్నారు. వీటిని మ్యాంగోమాల అంటారు. మన సంప్రదాయ వేడుకల్లో మామిడితో ఉన్న అనుబంధం వర్ణించలేనిది. అందుకే



మామిడి పిందెల డిజైన్లు గల జరీ చీరలు, ఆభరణాలు ఎప్పుడూ గ్రాండ్‌గా ఉంటాయి. కనీసం 25 పైసలంత సైజ్‌లో ఉండే కాసులతో తయారయ్యే మాల 30 నుంచి 300గ్రాముల దాకా బరువు ఉంటున్నాయి.

**డైమండ్స్‌కు కాసుల జత**

కాసు హారానికి ఫ్లాట్ డైమండ్స్, సింగిల్ కట్ డైమండ్స్, కెంపులు, పచ్చలు, ముత్యాలతోనూ... ఇలా కంటెంపరరీగా డిజైన్ చేయించుకోవచ్చు. జూకాలు, గాజులు కూడా కాసులతో చేయించుకుంటే పట్టు చీరల మీదకు ఈ డిజైన్ ఆభరణాలు బాగా నప్పుతాయి. వివాహ వేడుకలకు పట్టు చీరల మీదకు కాంబినేషన్‌గా ఎంత హెవీగా ఆభరణాలు వేసుకున్నా అందంగానే ఉంటుంది. వాటిలో బామ్మల కాలం నాటి లక్ష్మీ కాసుల మాలలు/ హారాలు మాత్రం ఎప్పుడూ సవ్వడి చేస్తూనే ఉన్నాయి. అందుకే కాసుల పేరు అనేది ఆధునిక మహిళల మెడలోనూ గలగల మంటోంది.

## ఈ బ్యాగ్ ధరెంతో తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే!

హాంగ్‌కాంగ్‌లో క్రిస్టీస్ అనే సంస్థ నిర్వహించిన వేలంలో 2కోట్ల 57లక్షల రూపాయలు చెల్లించి మరీ బ్యాగును ఆమె సొంతం చేసుకున్నారు. అది ప్రఖ్యాత ఫ్రెంచ్ లగ్జరీ ఫ్యాషన్ హౌజ్ 'హెర్మ్స్'కు చెందిన బిర్కిన్ బ్రాండ్ బ్యాగు. హ్యాండు బ్యాగుల తయారీ కోసం ప్రత్యేకంగా మొసళ్లను పెంచి మరీ వాటి చర్మంతో బ్యాగులు, పర్సులు తయారు చేసే హెర్మ్స్ కంపెనీ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు ఉన్నారు. విక్టోరియా బెక్‌హామ్ నుంచి అమెరికన్ టీవీ నటి



కిమ్ కర్దాషియన్ వరకు ఎంతో మంది సెలబ్రిటీలు తమ చేతిలో ప్రఖ్యాత హెర్మ్స్ బ్రాండ్ బ్యాగు ఉండాలని పోటీ పడి వాటిని సొంతం చేసుకుంటారు. బిర్కిన్ బ్యాగు ప్రారంభ ధర 7 వేల డాలర్లకు తక్కువగా ఉండదు.

ప్రస్తుతం ఆసియన్ మహిళ సొంతం చేసుకున్న బ్యాగును హిమాలయన్ నీలో మొసలి చర్మంతో తయారుచేశారు. అరుదైన 245.. 18 క్యారట్ వైట్ గోల్డ్ డైమండ్స్‌తో పొదగబడిన లాక్‌తో రూపొందిన గ్రేడియన్ కలర్ బ్యాగును సొంతం చేసుకోవడానికి ఎంతో మంది ఫ్యాషన్ ప్రియులు పోటీ పడటంతో చరిత్రలో అత్యంత ఎక్కువ ధరకు అమ్ముడుపోయిన బ్యాగుగా రికార్డుకెక్కిందని క్రిస్టీస్ నిర్వాహకులు తెలిపారు.

## వాష్ కరో.. షైన్ కరో..

### బుర్ఖాల కోసం ప్రత్యేక లిక్విడ్ వాష్... సృష్టించిన అక్కాచెల్లెళ్లు దేశంలోనే తొలి ఉత్పత్తిగా వెల్లడి

అన్ని వస్త్రాలూ ఒకలా ఉండవు. అలాగే అన్నింటికి ఒకే రకమైన వాషింగ్ ఉత్పత్తులూ పనికిరావు. ముఖ్యంగా ఖరీదైన ఫ్యాబ్రిక్స్ ఉపయోగించి రూపొందించే దుస్తుల కోసం మరింత జాగ్రత్తగా వాషింగ్ ఉత్పత్తులను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బుర్ఖాల కోసం నగరానికి చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఓ వైవిధ్యభరితమైన వాషింగ్ లిక్విడ్‌ని రూపొందించారు.

'డార్క్ కలర్ బుర్ఖాలు, వెయిల్స్, స్టోల్స్... వంటివి కొంత కాలం తర్వాత రంగులను కోల్పోయి కళావిహీనంగా మారుతున్నట్టు మా కాలేజ్ డేస్‌లో స్వయంగానూ, స్నేహితుల అనుభవాల ద్వారా గుర్తించాం. అప్పుడే వాటికి సరైన క్లీనింగ్ డిటర్జెంట్ మార్కెట్లో లభించడం లేదని అర్థమైంది' అంటూ చెప్పారు మసరత్ ఖాటూన్, మెహనూర్ ఖాటూన్. నగరానికి చెందిన ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్లు చదువు పూర్తయిన తర్వాత ఇదే అంశంపై చేసిన మార్కెట్ స్టడీ కూడా ఈ విషయాన్నే నిర్ధారించడంతో... వాషింగ్ ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించాలనుకున్నారు. ఒక సమస్యకు పరిష్కారంతో మార్కెట్లోకి ప్రవేశించాలనుకున్న వీరికి అప్పటికే కెమిస్ట్ అయిన



తండ్రి సహకారం కూడా తోడైంది.

'ఖరీదైన డిజైనర్ వేర్ గాఢమైన రసాయనాలతో తయారైన ఉత్పత్తుల వాడకం కారణంగా కాంతిహీనంగా మారుతున్నాయి. త్వరగా ఫేడ్ అవుతుండటంతో స్టోల్స్ తదితర వస్త్రాలను మహిళలు రెగ్యులర్‌గా వినియోగించలేకపోతున్నారు. బుర్ఖాకు వాడే క్లాత్ చాలా సాఫ్ట్‌గా ఉంటుంది. కెమికల్‌తో తయారైన లిక్విడ్ వినియోగిస్తే త్వరగా చిరిగిపోవడం, షేడ్ అవడం జరుగుతుంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఈ వుర్ఖా వాష్ రూపొందించాం' అని చెప్పారు. బేగంపేటలోని మ్యారీగోల్డ్ హోటల్‌లో బుధవారం దీనిని విడుదల చేసిన సందర్భంగా వీరు మాట్లాడుతూ... ప్రస్తుతం లిక్విడ్ రూపంలో విడుదల చేస్తున్నామని, త్వరలోనే బాటిల్స్ రూపంలోనూ అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ ఉత్పత్తికి సంబంధించి రిసెర్చ్, ప్రయోగాలన్నీ చండీఘడ్‌లో చేశామని, నగరంలో తయారీ జరుగుతోందన్నారు. బుర్ఖాలకు సంబంధించి అందుబాటులోకి వచ్చిన తొలి వినూత్న వాషింగ్ ఉత్పత్తిగా వీరు పేర్కొన్నారు.

## మీ లుక్ ఇలా మార్చుకోండి


ఎత్తు తక్కువ ఉన్నవారు పొడవుగా కనిపించాలన్నా, సన్నగా ఉన్నవారు కొంచెం బొద్దుగా కనిపించాలన్నా ఈ చిన్న చిన్న కిటుకులు పాటించాలి. ఎత్తు తక్కువ ఉన్నవారు చిన్న అంచు(బార్డర్) లేదా అసలు అంచు లేని చీరలు కట్టుకుంటే పొడువుగా కనిపిస్తారు. చర్మరంగుకు దగ్గరగా ఉండే రంగు దుస్తులను ధరిస్తే మీ రూపం పొడువుగా కనిపిస్తుంది. సన్నగా ఉన్నవారు అలంకరణలు ఎక్కువ ఉన్న అంటే గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ చేసిన దుస్తులు, చీరలు కట్టుకుంటే ఆకర్షణీయంగా కనిపిస్తారు.నలుపు, ఎరుపు, నీలం.. వంటి బాగా ముదురు రంగు దుస్తుల మీదకు బంగారు ఆభరణాలు ధరిస్తే అందం రెట్టింపు ఆకర్షణీయంగా కనిపిస్తుంది. బొద్దుగా ఉన్నవారు చర్మం రంగు దుస్తులు ధరిస్తే మరింత లావుగా కనిపిస్తారు.బొద్దుగా, ఎత్తు తక్కువ ఉన్నవారు చారల దుస్తులు, చీరలు ధరించాలంటే.. నిలువు చారలున్నవి ఎంచుకోవాలి.





# వేడుకగా శంకర్ కుమార్తె వివాహం

ప్రముఖ దర్శకుడు శంకర్ పెద్ద కుమార్తె ఐశ్వర్య వివాహం వేడుకగా జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ తరుణ్ కార్తీక్ తో సోమవారం ఉదయం ఆమె ఏడడుగులు వేశారు. చెన్నైలో ప్రముఖ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ



వివాహ వేడుకలో ఇరు కుటుంబాలు, సినీ ప్రముఖులు సందడి చేశారు. కమల్‌హాసన్, రజనీకాంత్, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు, సూర్య, కార్తి, నరేశ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కొత్త జంటకు నెటిజన్లు అభినందనలు తెలుపుతున్నారు. వైద్యురాలైన ఐశ్వర్యకు ఇది రెండో వివాహం. 2021లో క్రికెటర్ రోహిత్‌తో ఆమె వివాహం జరిగింది. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. రోహిత్‌పై వచ్చిన పలు ఆరోపణల కారణంగానే ఆమె విడిపోయినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగింది. తరుణ్ కార్తీక్.. శంకర్ సినిమాలకూ సహాయ దర్శకుడిగా పని చేస్తున్నారు. శంకర్ ప్రస్తుతం రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నారు. కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతోన్న 'భారతీయుడు 2' జూన్‌లో విడుదల కానుంది.

రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'గేమ్ ఛేంజర్' సెప్టెంబర్, అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.


# సీతా కళ్యాణ వైభోగమే 26న విడుదల

సుమన్ తేజ్ , గరీమ చౌహాన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్న చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ మేరకు చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా మీడియాకు చిత్ర విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ.. కొత్త హీరోని నమ్మి సినిమా తీయడం అంత ఈజీ కాదు. మా మీద నమ్మకంతో చిత్రాన్ని తీసిన నిర్మాత రాచాల యుగంధర్‌కి థాంక్స్. గరీమ చౌహాన్ చక్కగా నటించారు. మా దర్శకుడు సతీష్ గారు అన్ని అంశాలను కలగలపి మంచి కమర్షియల్ సినిమాను తీశారు. గగన్ విహారి చాలా వైల్డ్‌గా నటించారు. సంగీతం, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. మా ఫ్యాషన్ పార్ట్నర్స్ అయిన నీరుస్‌కు థాంక్స్. మా చిత్రాన్ని ఆడియెన్స్ ఆదరించాలని కోరారు. హీరోయిన్ గరీమ చౌహాన్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమకు థాంక్స్. నాకు ఇదే మొదటి చిత్రం. ఇక్కడ అందరూ నన్ను ప్రోత్సహిస్తున్నారు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. మహిళలకు తగిన ప్రాధాన్యం, గౌరవం ఇవ్వాలని చెప్పే సినిమా ఇది. మా మూవీని చూసి అందరూ ఆదరించండని అన్నారు. నటుడు గగన్




విహారి మాట్లాడుతూ.. ధర్మపురితో హీరోగా నాకు మంచి పేరు వచ్చింది. దర్శకుడు సతీష్ గారు సీతా కళ్యాణ వైభోగమే కథ చెప్పారు. టైటిల్ వింటేనే ఎంతో హాయిగా అనిపించింది. రాముడు, సీత అనే కాన్సెప్ట్‌తోనే ఈ చిత్రాన్ని తీశారు. ఇందులో నేను చాలా వైల్డ్‌గా కనిపిస్తాను. మా చిత్రాన్ని ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని అన్నారు.

# కల్కి విడుదలలో మరింత ఆలస్యం?



గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కల్కి 2898 ఏడీ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ముందుగా ప్రకటించిన ప్రకారం మే 9న విడుదల చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా ఈ మూవీ మరో తేదీన రాబోతుందంటూ వార్తలు ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా కల్కి 2898 ఏడీ రిలీజ్ డేట్‌పై కొత్త అప్‌డేట్ బయటకు వచ్చింది. చిత్రీకరణ, పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్య కారణంగా ఈ చిత్రాన్ని జులై 12న విడుదల చేయబోతున్నారంటూ వార్త వస్తోంది. మరి ఈ విడుదల తేదీపై మేకర్స్ నుంచి అధికారిక అప్‌డేట్ వస్తే క్లారిటీ వచ్చే అవకాశాలున్నాయి. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై సీ అశ్వనీదత్ నిర్మిస్తున్న కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ టైటిల్, గ్లింప్స్ వీడియో, టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతున్నాయి.

మేకర్స్ చాలా రోజుల క్రితం విడుదల చేసిన కల్కి 2898 ఏడీ రైడర్స్ కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో సినిమాపై అంచనాలు పెంచేస్తూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. నాగ్ అశ్విన్ టీం కొన్ని రోజుల క్రితం ఇటలీలోని సర్దినియా ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే పాటను చిత్రీకరించారని తెలిసిందే. లొకేషన్‌లో ప్రభాస్, దిశాపటానీ స్టైలిష్ లుక్‌లో ఉన్న స్టిల్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఈ సాంగ్ ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా కనిపించబోతున్నట్టు నెట్టింట రిలీజ్ చేసిన క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.



# 18న వస్తోన్న పొట్టేల్ సినిమా

మల్లేశం, వకీల్‌సాబ్, మ్యాస్ట్రో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్' యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, పాటలు తెగ ఆకట్టుకున్నాయి.

ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా టీజర్‌ను శ్రీరామ నవమి కానుకగా ఏప్రిల్ 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాను ఎస్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



# వారణాసిలో రణ్‌వీర్, కృతి సనన్


విలక్షణ నటనతో ఎంటర్‌టైన్ చేసే అతికొద్ది మంది బాలీవుడ్ యాక్టర్లలో ఒకడు రన్‌వీర్ సింగ్. అందం, అభినయం, స్టన్నింగ్ యాక్టింగ్‌తో ఇంప్రెస్ చేసే టాలెంట్ ఉన్న బ్యూటీ కృతిసనన్. ఈ భామ గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేదు. ఈ ఇద్దరు యాక్టర్లు ఒక్కచోట సందడి చేస్తే ఎలా ఉంటుంది. రన్‌వీర్, కృతిసనన్ పాపులర్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా ఫ్యాషన్ షోలో థీమ్‌ను ప్రతిబింబించే కాస్ట్యూమ్స్‌లో ర్యాంప్ వాక్ చేసి ఔరా అనిపించారు. అనంతరం రన్‌వీర్‌సింగ్, కృతిసనన్ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని సందర్శించారు. రన్‌వీర్‌సింగ్, కృతిసనన్ వారణాసి సందర్శనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# మురుగుదాస్ మూవీ పేరు సికిందర్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో ఓ మూవీ రానున్నట్లు గత కొన్ని చేయనున్నట్లు ప్రకటించారు. బాలీవుడ్ టాప్ స్టార్ సల్మాన్ ఖాన్, సౌత్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ కాంబినేషన్ లో ఓ సినిమా








రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను నిజం చేస్తూ.. రంజాన్ కానుకగా సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండగా.. ఈ చిత్రానికి 'సికందర్'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు.

ఇక ఈ సినిమాను 2025 ఈద్ కానుకగా విడుదల తెరకెక్కుతోంది. రంజాన్ సందర్భంగా ఈ సినిమా టైటిల్ ఎనౌన్స్ చేశారు మూవీ మేకర్స్.

ఈ సినిమాకు సికందర్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. సాజిద్ నదివాలా నిర్మిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది రంజాన్ పండుగకు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఇంకా ఎవరెవరు నటిస్తున్నారు, టెక్నికల్ టీమ్ వివరాలు ఇంకా వెల్లడించలేదు.

